నేటి దినపత్రిక సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం
మంగళవారం 30-4-2024 పేజీలు 8



# తూర్పులో ఎంవీవీ ఎదురీత!

తాయిలాల పంపిణీ వ్యవహారంపై రచ్చ రచ్చ
వైసీపీ కీలక నేతపై చేయి చేసుకున్న ఎంవీవీ ?
భగ్గుమన్న వైసీపీ క్యాడర్, పెందుర్తిలో రహస్య భేటీ
అభ్యర్థి ఓటమే లక్ష్యంగా పావులు కదుపుతున్న కొందరు కార్పొరేటర్లు

మల్లవరపు శ్రీనివాసరావు
(సూర్య ప్రధానప్రతినిధి-విశాఖపట్నం)

సొంతపార్టీ నాయకుల సహాయనిరాకరణతో విశాఖ పార్లమెంటు సభ్యుడు, తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ పరిస్థితి అగమ్యగోచరంలో పడింది. సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ తూర్పు నియోజకవర్గంపై కన్నేసిన ఎంవీవీ ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలన్న ఉత్సుకతతో నియోజకవర్గంలోని వైసీపీ నేతలను కొన్ని నెలల ముందుగానే ప్రసన్నం చేసుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. వార్డు స్థాయి నేతల నుంచి కార్పొరేటర్, ఆఖరికి ఎమ్మెల్యే టికెట్టుకు పోటీలో ఉన్న కొందరు నేతలను భారీ స్థాయి తాయిలాలతో లోబరుచుకున్నారన్న వార్తలు అప్పట్లోనే గుప్పుమన్నాయి. తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ అప్పట్లోనే ఒకొక్క కార్పొరేటర్‌కు రూ.25లక్షల మేర నజరానా, వీరందరినీ ఒక చోటకు చేర్చిన ఆరిలోవకు చెందిన ఓ నేతకు ఒక ఫ్లాట్‌ను నజరానాగా ఇచ్చినట్టు అప్పట్లో వార్తలు హల్‌చల్ చేశాయి. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి రోజులు గడుస్తున్నా ఎంవివి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేక పోవడంతోపాటు ఎన్నికల సమయంలో తమల్ని పట్టించు కోవడం లేదన్న భావనతో కొందరు నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ నజరానా విషయం తేల్చమని ఎంవీ వీ పై వత్తిడి తీసుకు వచ్చినట్టు తెలిసింది. ఈనేపథ్యంలో ఇటీవల ఎంవీవీ తన కార్యాలయంలో ఓ సమావేశం ఏర్పాటు చేసి కార్పొరేటర్ల సమక్షంలో పంచాయితీ నిర్వహించినట్టు సమాచారం. వాడివేడిగా సాగిన సమావేశంలో సహనం కోల్పోయిన ఎంవీవీ ఆరిలోవకు చెందిన ఓ నాయకుడిపై చేయి చేసుకున్నట్టు తెలిసింది. దీంతో భగ్గుమన్న నేతలు కార్యాచరణ రూపొందించుకునేందుకు వీలుగా నగరానికి దూరంగా పెందుర్తి సమీపంలోని ఓరహస్య ప్రదేశంలో కొందరు కార్పొరేటర్ల సమక్షంలో సమావేశమై సమాలోచన చేసినట్టు విశ్వసనీయ

మిగతా 2లో





# చంద్రబాబును నమ్మితే..
# గోవిందా.. గోవిందా..

బాబుని నమ్మడమంటే.. కొండ చలువ నోటిలో తలకాయ పెట్టడమే మేలు

2014లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చని చంద్రబాబు
చోడవరం బహిరంగసభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి





**చోడవరం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** బాబును నమ్మడం అంటే కొండచిలువ నోటిలో తలకాయ పెట్టడమే అని, పన్నీరుని తీసుకువచ్చి బురదలో పోస్తే ఎలా వృధా అవుతుందో చంద్రబాబుని నమ్మితే అలా అవుతుందని, గోవిందా గోవిందా అనడమేనని, గోవిందా అంటే తిరుపతి గోవింద కాదని, చంద్రబాబుని నమ్ముకుంటే గోవిందా... గోవిందా... అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శలు కురిపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టో విడుదల చేసిన తరువాత ఉత్తరాంధ్రలో తొలి బహిరంగ సభను అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2014లో టిడిపి మేనిఫెస్టో చూపిస్తూ గెలిచిన తర్వాత ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలని, జాబు రాకపోతే నిరుద్యోగ భృతి 2 వేలు ఇస్తానని హామీ, రైతు రుణమాఫీ, బ్యాంకులలో పెట్టిన బంగారు రుణాలు, డ్వాక్రా రుణాలుమాఫీ, 0 వడ్డీ, ఆడబిడ్డ పుడితే 25 వేలు డిపాజిట్, పేదవాడికి మూడు సెంట్లు స్థలం, ఉమ్మడి రాజధాని , రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని నమ్మించి, ఏ

మిగతా 2లో

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంశంపై ధర్మాన స్ట్రాంగ్ రియాక్షన్

- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్ అన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదు
- అబద్ధ ప్రచారాలతో ఎన్నికలు గడిపేద్దామనుకుంటున్నారా?
- సమగ్ర సర్వే ద్వారా ఎంతో మేలు చేకూరుతోంది



**శ్రీకాకుళం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ల్యాండ్ టైటిలింగ్ యక్ట్ అన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయమని ఎప్పుడో చెప్పామని స్పష్టం చేశారు. మళ్లీ ఇప్పుడు స్పష్టం చేస్తున్నామని ఉద్ఘాటించారు. భూములపై కొత్త టైటిలింగ్ యాక్ట్ తీసుకురావాలన్నది కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయమని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్రాలపై

మిగతా 2లో

# నామినేషన్ ర్యాలీ స్ఫూర్తితో.. విజయోత్సవ ర్యాలీ దిశగా..

- రాజన్న దొర అడుగుల దూకుడు
- అడుగడుగునా ప్రజల నీరాజనాలు



**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరును మరింత పెంచుతూ ప్రజల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్న దొర అన్ని తానై చొచ్చుకొనిపోతూ ప్రజల నుండి నీరాజనాలు పలుకుతుండగా మద్దతు కూడగడుతూ రానున్న ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా అడుగులు వడివడిగా వేస్తూ ముందుకు పోతున్నారు. ఇటీవల నామినేషన్ల పర్వంలో సాలూరు మున్సిపాలిటీలో కనీ విని ఎరుగని మాదిరి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్యాడర్ అంతా నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడంతో పట్టణం వైసీపీ రంగు మయం అయిన విషయం పాఠకులకు విధితమే. సాధారణంగా ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ వచ్చే రాజన్న దొర నామినేషన్ల కార్యక్రమం ఇంత అట్టహాసంగా కార్యకర్తలే అన్ని దగ్గరుండి అభ్యర్థికి సంబంధం లేకుండా చేసుకోవడంతో విపక్ష కూటమి నాయకుల్లో వణుకు పుట్టించింది. నామినేషన్ల ర్యాలీ స్ఫూర్తితో రాజన్న ధర మరో అడుగు ముందుకు వేస్తూ నియోజకవర్గం లోని మండలాలతో పాటు సాలూరు పట్టణ పరిధిలోని వార్డుల్లో ప్రచార జోరును రెండింతలు పెంచారు. వినూత్న రీతిలో ప్రచార కార్యక్రమాలకు పదును పెడుతూ ప్రజల

మిగతా 2లో

## 37వ వార్డులో సినీ నటుడు పృథ్వీ సందడి

విశాఖ దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ తరుపున ప్రచారం



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 37వ వార్డులో సినీ నటుడు పృథ్వీ సోమవారం సందడి చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న వంశీకృష్ణకు ఓటేయాలని

మిగతా 6లో

## ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తా

- పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్
- మద్దతు తెలిపిన నార్త్ ఇండియన్స్



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న తనకు మద్దతు తెలపాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే

మిగతా 6లో

## కూటమికి తూట్లు.. బయటపడడానికి పాట్లు..

- కార్యకర్తలకు, నాయకులకు విలువలేదు
- కూటమి నుంచి బయటికి వస్తున్న కొణతాల ముఖ్య అనుచరులు
- కూటమి ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దు అంటూ హెచ్చరిక



2లో

## నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**హిరమండలం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని.. కుటుం బాలు సంతోషంగా ఉన్నాయని

మిగతా 2లో

# ముస్లింలకు అండగా వైసీపీ

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వైవీ, బొత్స, కేకే రాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** ముస్లిం సంఘం ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని అక్కయ్యపాలెం షాదీ ఖానాలో సోమవారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు విశాఖ పార్లమెంట్ అభ్యర్థి

మిగతా 2లో

## కంట్రోల్ రూంలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిశీలకులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్టణం పార్లమెంటు నియోజకవర్గ సాధారణ, పోలీసు పరిశీలకులు అమిత్ శర్మ, అమిత్ కుమార్ స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్లమెంటు నియోజకవర్గ స్థానంలో

మిగతా 2లో

## సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర

- ఓటర్లలో విశ్వాసాన్ని కల్గించాలి
- జిల్లా పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్
- పోలింగ్ సిబ్బందితోపాటే మైక్రో అబ్జర్వర్లు వెళ్లాలి
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



6లో

## జగన రాక్షస పాలన అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలి

భీమిలి కూటమి అభ్యర్థి గంటా





**పద్మనాభం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగుతున్న జగన్ రాక్షస పాలన అంతమొందించడానికి సిద్ధంగా ఉండాలని భీమిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో గందవరం, కొవ్వాడ, పెంట, అనంతవరం, బాందేవుపురం, విలాసఖానపాలెం గ్రామాలలో గంటా సార్వత్రిక ఎన్నికల ప్రచారంను ఘనంగా నిర్వహించారు. ముందుగా పద్మనాభం నుండి మాజీ ఎంపీపీ గోపిబాబు ఆధ్వర్యంలో కొవ్వాడ గ్రామం వరకు ఎన్నడూ లేని విధంగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. మిట్ట మధ్యాహ్నం మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా టీడీపీ అభ్యర్థి గంటా గెలుపు కోసం మేము సైతం అన్న రీతిలో ర్యాలీ చేసారు. ఆయా గ్రామాలలో గోపిబాబు,

మిగతా 2లో

## గీతక్కకు గిరిజనులు గోడు

- గిరిజనం కళ్లల్లో వెలుగులేవి
- ఇదేనా? నా ఎస్సీ.. నా ఎస్టీ
- ఓట్లతోనే బుద్ధి చెబుతామంటున్న అడవి బిడ్డలు
- కొత్తపల్లి గీతకు మద్దతుగా ఇప్పటికే ఆనంద ర్యాలీలు





**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** నా ఎస్సీలు, నా ఎస్టీలు అని చెప్పుకొంటున్న సీఎం జగన్‌కు ఈ సారి ఓట్లడిగే పరిస్థితి ఉండనీయబోమని గిరిజనులు హెచ్చరిస్తున్నారు. అడవి బిడ్డల మహోన్నతికి చాలా చేశామని

మిగతా 2లో

## సూపర్ సిక్స్ కాదు.. డక్కౌటే
# టీడీపీపై బొత్స ఝాన్సీ ఫైర్

- జగన్ నినాదాలతో దద్దరిల్లిన మధురవాడ వాంబే కాలనీ
- హోరెత్తిన సిద్ధం నినాదాలు
- భీమిలి నియోజకవర్గంలో డా.బొత్స ఝాన్సీ, అవంతి శ్రీనివాస్ ప్రచారం



**భీమిలి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సి ఎంగా చేసే వరకు విశ్రమించవద్దని బొత్స ఝాన్సీ అన్నారు. మధురవాడ వాంబే కాలనీలో ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేసే వారికి బుద్ధి

మిగతా 2లో

## సూపర్ సిక్స్ కాదు.. డక్కౌటే
# టీడీపీపై బొత్స ఝాన్సీ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలన్నారు. విశాఖ పరిపాలనా రాజధాని అయితే భీమిలి ప్రాంతం కీలక మవుతుందన్నారు. అది వాస్తవ రూపం దాల్చాలంటే జగన్ గెలవాలన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజల ముందుకు వస్తున్న వారిని డక్కౌట్ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కొంగ జపంతో ప్రజలను మధ్య పెడుతున్నదని, గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. జగన్ ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను, అవంతి శ్రీనివాస్ గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, సినీ నటి శ్యామల, స్థానిక నీయకులు పోతిన శ్రీనివాస్ తదితరులు సభలో ప్రసంగించారు. వాంబే కాలనీ 7 వ వార్డులో ని ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.

## జగన రాక్షస పాలన అంతమొందించడానికి
# ప్రజలు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

గణేష, ఎర్రిబాబు గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం గంటా మాట్లాడుతూ జగన రాక్షస పాలనతో ప్రజలు విసుగు చెంది చంద్రబాబు సుపరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ ఎండాకాలంలో జగనకు ప్రజలు తేరుకోలేని షాక్ ఇస్తారని ఆయన ఆరోపించారు. గ్రామాలు జనసంద్రంగా మారాయి. ఈ జనంను గతంలో ఎన్నడూ చూడలేదని గంటా అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూంలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన పరిశీలకులు

(మొదటి పేజీ తరువాయి)

పోటీచేసే అభ్యర్థులతో సమావేశం అనంతరం వారిద్దరూ కంప్లైంట్ మానటరింగ్ సెల్, ఎంసీఎంసీ సెల్, మీడియా కేంద్రాన్ని సందర్శించారు. 24లో7 వెబ్ కాస్టింగ్, ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాన్ని, ఇతర కేంద్రాలను తనిఖీ చేసిన వారు అక్కడ నుంచి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ విధులు నిర్వహించాలని తప్పిదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి శ్రీనివాస ఫణి, కలెక్టరేట్ ఏవో దేవ్ ప్రసాద్ ఇతర అధికారులు ఉన్నారు.

# ముస్లింలకు అండగా వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

బొత్స ఝాన్సీ లక్ష్మి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే రహమాన్, ఫరుక్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ, మైనార్టీలకు అండగా నిలిచిన వైఎస్ఆర్ కుటుంబం పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా అనేక కుటుంబాల్లో వెలుగులు వచ్చాయని అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసుకుని మరింత పురోభివృద్ధి సాధించాలంటే మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని,దానికి ఎన్ని కల్లో మద్ధతు పలకాలని విజ్ఞప్తి చేశారు. మక్కా నుంచి జంజం జలాలను విమానంలో అనుమతించాలంటూ తాను గతంలో పార్లమెంటులో ప్రస్తావించిన అంశాన్ని గుర్తు చేశారు.

# మళ్లీ మోడీ వస్తే భవిష్యత్తు అంధకారమే

**- రాష్టానికి జరిగిన అన్యాయంపై చర్చ జరగాలి**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి**



**అనకాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం వస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని, రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో రోటరీ సమావేశ మందిరంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో సిపిఐ ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించింది. జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మోడీని ఓడించకపోతే దేశం ప్రమాదంలో పడుతుందని అన్నారు. ఇండియా కూటమి ద్వారానే దేశము, రాజ్యాంగము సురక్షితంగా ఉంటాయని, ఆ దిశగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అప్పట్లో తిరుపతి సభ సాక్షిగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారని కానీ పదేళ్లుగా ఆ ఊసే లేదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ రైల్వే జోను వంటి విభజన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు దారధత్వం చేస్తున్నారని మండిపడ్డారు. పోరాడవలసిన ప్రాంతీయ పార్టీలు టిడిపి, వైసిపి కేంద్రంతో కుమ్మక్కై రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 2024 కి దేశ ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి వస్తుందని గొప్పలు చెప్పుకున్న కేంద్ర ప్రభుత్వం అది తమ గొప్పతనం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఏ ప్రభుత్వం ఉన్నా దేశ ఆర్థిక వ్యవస్థ మూడో స్థానంలో ఉంటుందనే విషయాన్ని గతంలోనే ఆర్థికవేత్తలు చెప్పారనే విషయాన్ని విస్మరించకూడదన్నారు. జిడిపి వల్ల సామాన్యుల బ్రతుకులు మారవని వారి ఆదాయ వనరులు మెరుగైనప్పుడే దేశం ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై విస్తృత చర్చ జరగాలని, బిజెపి చేసిన మోసాలను ఇంటింటికి వివరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్, అసెంబ్లీ అభ్యర్థి ఐ. ఆర్. గంగాధర్, ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి తనకాల అనంతరావు, పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి బోని తాతారావు, నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రుత్తల శ్రీరామ్ మూర్తి, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి బి. శ్రీనివాసరావు, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాసరావు లు ప్రసంగించారు. సమావేశంలో మత్స్యకార సంఘం రాష్ట్ర నాయకుడు జగన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు రాజాన దొరబాబు, రాము నాయుడు, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# వైయస్ఆర్‌సిపిలోకి వ్యాపార వేత్త శ్రీనివాస రెడ్డి



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** ప్రముఖ వ్యాపార వేత్త శ్రీనివాస రెడ్డి, సోమవారం నాడు వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. లోకసభ అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ, విశాఖ ఉత్తర నియోజక వర్గ అభ్యర్థి కె కె రాజు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. స్థానిక అబీద్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో బొత్స ఝాన్సీ, కెకె రాజు లు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కూటమికి తూట్లు.. బయటపడడానికి పాట్లు..

**అనకాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని అధికారపార్టీ అరాచకాలను ఎండగట్టాలంటూ టీడీపి, బీజేపీ, జనసేన పార్టీలు సంయుక్తంగా కూటమి పేరుతో ఒకటై ఎన్నికల్లో పోటీ చేస్తున్న సంగతి విదితమే. కాగా అనకాపల్లి నియోజకవర్గంలో మాత్రం కూటమిలో కుమ్ములాటలు రోజు రోజుకి పెరి పోతున్నాయి. ఇక్కడ టీడీపి, జనసేన, బీజేపీ పార్టీలలో గ్రూపుల కారణంగా అందరూ నాయకులుగానే చలామణి అయ్యి కార్యకర్తలపై చవకబారు అజమాయిషీ చేయడంతో కూటమిలో ఉన్న కార్యకర్తలకు, చోటా మోటా నాయకులకు విలువలేకుండా పోతుందని పలువురు కార్యకర్తలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కారణంగా కూటమి నుంచి అనకాపల్లి జనసేన పార్టీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ ముఖ్య అనుచరులు బుద్ధ శ్రీనివాసరావు, ఎండి జిలాని, గోలి వెంకటరావు తదితరులు కూటమికి గుడ్ బై చెప్పి రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి

అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమక్షంలో అధికార పార్టీలోకి సోమవారం చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిలో కార్యకర్తలకు నాయకులకు విలువలేదని, విలువలేని చోట గౌరవం ఉండదని తెలుసుకొని కూటమిలోని జనసేన పార్టీని విడిచి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు మెచ్చి వైసీపీ లోకి రావడం జరిగిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో భరత్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మలసాల కిషోర్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, కలగా గున్నయ్య నాయుడు, బీశెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో ఎంవీవీ ఎదురీత!

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ఎలాగైనా ఈ ఎన్నికల్లో ఎంవీవీ కి సహాయ నిరాకరణ చేయాలని తీర్మానించినట్టు తెలిసింది. చూచాయిగా విషయం తెలుసుకున్న ఎంవీవీ కొందరు కార్పొరేటర్లను పిలిపించుకుని వారిని తీవ్ర స్థాయిలో బెదిరించినట్టు విశ్వసనీయ సమాచారం. అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటానంటూ ఎంవీవీ వీరిని బెదిరించినట్టు తెలిసింది. ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఓ కార్పొరేటర్ భర్తపై ఎంవీవీ తీవ్ర పదజాలం ఉపయోగిస్తూ హెచ్చరించినట్టు వైసీపీ నేతలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలకు తోడు తమ ప్రమేయం లేకుండానే కొన్ని రోజులుగా ఎంవీవీ తన సొంత మనుషులను రంగంలోకి దింపి వార్డుల్లో నేరుగా ఓటర్లను కలుస్తూ వారికి నగదు, తాయిలాలను పంపిణీ చేస్తుండడం వీరికి రుచించడం లేదు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పార్టీ కోసం దశాబ్దాల నుంచి కష్టపడి పని చేసి ఈ సారైనా టికెట్టు దక్కుతుందన్న ఆశాభావంతో ఉన్న కొందరు నేతలు ఎంవీవీ చర్యలపై లోలోన మండిపడ్డారు. సామాజికంగా బలమైన ఈ నేతలు ఎంవీవీ కి టికెట్టు ఇస్తే తమ రాజకీయ భవిష్యత్ ఏమిటన్న ఆందోళనలతో ఎట్టి పరిస్థితుల్లో ఎంవీవీకి టికెట్టు రాకుండా ఏం చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తూనే అధిష్టానంపై తీవ్ర స్థాయిలో వత్తిడి తీసుకువచ్చారు. అయితే టికెట్టు సాధించడంలో ఎంవీవీ పైచేయి సాధించి ఎన్నికల బరిలో నిలిచారు. తూర్పు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన అక్కరమాని విజయ నిర్మల అయిదేళ్ళలో పార్టీకి విశేష సేవలందించారు. అదే విధంగా ఆమెకు పార్టీ అదే స్థాయిలో సముచిత స్థానం ఇస్తూ వీఎంఆర్‌డిఏ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. అయితే ఎమ్మెల్యే పదవి తన జీవితాశయంగా భావిస్తూ ఈ సారి ఎన్నికల్లో తనకు పార్టీ టికెట్టు కట్టబెడుతుందన్న ఆశతో ఉన్నారు. అయితే రాజకీయ సమీకరణాల నేపథ్యంలో పార్లమెంటు సభ్యుడు ఎంవీవీ తూర్పు టికెట్టును ఆశించడం, దాన్ని సాధించడంతో తూర్పు రాజకీయం రంజుగా మారింది. దీంతో అక్కరమాని పార్టీలో ఇక తమకు భవిష్యత్ లేదన్న భావనతో ఆమె ఇటీవల తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుని వైసీపీకి జలక్ ఇచ్చారు. అంతకు ముందు తూర్పులో బలమైన నేతగా ఉన్న సీనియర్ నేత, ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ అనూహ్యంగా వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకోవడం, ఎంపి ఎంవీవీ పై తీవ్ర స్థాయిలో అన్ని వైపుల నుంచి యుద్ధం ప్రారంభించారు. నిజానికి తూర్పులో బలమైన సామాజిక వర్గానికి ప్రతినిధులుగా కొనసాగుతున్న అక్కరమాని, వంశీకృష్ణ శ్రీనివాస్‌లు వైసీపీని వీడడం ఒక రకంగా వైసీపీకి పెద్ద దెబ్బని చెప్పవచ్చు. దీనికి తోడు విశాఖ మేయర్‌గా కొనసాగుతున్న గొలగాని హరి వెంకటకుమారి తూర్పు నియోజకవర్గ వాసి. ఆరిలోవ ప్రాంతంలో నివాసముంటున్న ఆమె ఈ పర్యాయం తూర్పు నియోజకర్గ టికెట్టు ఆశించారు. అయితే మారిన రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఆమెను ఒకానొక దశలో గాజువాక నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలపాలని అధిష్టానం భావించింది. ఈ రకంగా జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లవుతుందని భావించింది. అయితే అనకాపల్లి నుంచి గతంలో ప్రాతినిధ్యం వహించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ప్లేస్‌మెంట్ చేయాల్సి రావడంతో అప్పుని సరి పరిస్థితుల్లో గాజువాకను అమర్‌నాథ్‌కు కేటాయించాల్సి రావడంతో విశాఖ జిల్లాలో బలమైన సామాజికవర్గం యాదవులకు మొండిచేయి చూపినట్టయింది. దీంతో జిల్లా వ్యాప్తంగా యాదవులు

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంశంపై ధర్మాన స్ట్రాంగ్ రియాక్షన్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం ఒత్తిడి తీసుకు వస్తూనే ఉందని తెలిపారు. అదే బీజేపీతో టీడీపీ ఇప్పుడు జట్టుకట్టుంది. జట్టుకట్టి ఇప్పుడు టైటిలింగ్ యాక్టు టీడీపీ నేతలు వక్రభాష్యాలు చెప్తున్నారని మంత్రి మండిపడ్డారు. సోమవారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంశంపై మంత్రి ధర్మాన స్పందించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏమన్నారంటే.. దేశవ్యాప్తంగా ఆ దీనిపై ఏకాభిప్రాయం వచ్చిన తర్వాతే ఆలోచన చేస్తాం. న్యాయస్థానాల్లో దాఖలైన పిటిషన్లపై తీర్పులు తర్వాత మాత్రమే ఆలోచన.అంతవరకూ యాక్టు అమలు చేయమని గతంలోనే స్పష్టంచేశాం.ల్యాండ్ టైటిలింగ్ యక్ట్ అన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదు.ఇది కాకుండా రైతులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు చేశాం. సమగ్ర సర్వేద్వారా ఎంతో మేలు చేకూరుతోంది.అత్యాధునిక టెక్నాలజీని సర్వేకోసం వినియోగించాం. దీనివల్ల రికార్డులు అప్ టు డేట్ గా ఉంటాయి పరిపాలన వికేంద్రకరణ వల్ల ఎన్నో ప్రయోజనాలు. గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వస్తాయి.మొత్తం కంప్యూటరీకరణ జరుగుతుంది, ఆటోమేటిగ్గా మ్యుటేషన్ జరుగుతుంది. ఇంత చేస్తుంటే.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారురు.చేతకాని దద్దమ్మలు చేసే తప్పుడు ప్రచారాలు ఇవి. రైతులకోసం ఏరోజూ ఆలోచించని దద్దమ్మలు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారు.జగన్ భూములు తీసుకునేవాడా? భూములు పంచేవాడా? ఈ ఐదేళ్ల పాలనే చెప్తుంది. 26 లక్షల ఎకరాలపై నిరుపేదలకు సర్వహక్కులు కల్పించింది జగన్నాదా? అలాంటి జగన్ మీకు భూములు తీసుకునేవాడిలా కనిపిస్తున్నాడా?.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడైనా ఇలా జరిగిందా? ఇంత గొప్ప నాయకుడు ఎక్కడైనా ఉన్నాడా? చుక్కల భూములను నిరుపేద రైతులకు పంచితే జగన్ మీకు భూములు లాక్కునేవాడిలా కనిపిస్తున్నాడా? 31 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చిన జగన్ మీకు భూమిని లాక్కునే వాడిలా కనిపిస్తున్నాడా? రాష్ట్రంలో ప్రజలం తా అమయాకులని అనుకుంటున్నారా? మీరేం చెప్తే అది నమ్ముతారన్న భ్రమలో ఉన్నారా? మీ చేతిలో ఉన్నవి ఎల్లోమీడియా మాత్రమే? కాని ప్రజల చేతిలో ఫోన్ల రూపంలో కోట్లాది ఛానల్స్ ఉన్నాయి. నిజాలను వారే అందరికీ వివరిస్తారు ప్రజల భూములు తీసుకుని వ్యాపారాలు తీసుకునే భావజాలం టీడీపీది. భూములను నిరుపేదలకు పంచాలన్న భావజాలం జగన్ ది. చెప్పుకోవడానికి ఏమీ లేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఏ వేదికపైనైనా వచ్చి చర్చకు నేను సిద్ధం. రైతులకు అనుకూల నిర్ణయలు తప్ప, ఒక్క వ్యతిరేక నిర్ణయాన్నీ తీసుకోలేదు. దొంగరాతలు, తప్పుడు ప్రచారాలు మానండి.. ఈ రాష్ట్ర ప్రభుత్వం టైటిలింగ్ యాక్ట్ ను అమలు చేయదు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియా మీట్ రిజిస్ట్రేషన్ శాఖలో తీసుకువచ్చిన కార్డ్ 2.0 అనే ఓ ప్రాజెక్టు పై విపక్షాలు మీడియా ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడుతున్నాయి. ఆన్లైన్ స్లాట్ బుకింగ్, ఎక్కడి నుంచి ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తూ ఆటో మ్యుటేషన్, ఆటో మ్యుటేషన్ మరియు జారీ చేయడం, స్టాక్ హోల్డింగ్ ఇంటిగ్రేషన్ తదిరత విషయాలకు సంబంధించిన సాఫ్ట్ వేర్ కార్డ్. ఒక చోట నుంచి ఒక చోట రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు వీలుగా ఉపయోగపడే సాఫ్ట్వేర్, డాక్యుమెంట్లను ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఉపయోగపడే సాఫ్ట్వేర్, ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకునేందుకు వీలుగా ఉపయోగపడే సాఫ్ట్వేర్, ఆటో మ్యుటేషన్ అంటే ఇంతకుముందు మనం తహశీల్దారు దగ్గరే మ్యుటేషన్ చేసుకోవడానికి వెళ్లేవాళ్లం. ఇప్పుడలా ఉండదన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆన్లైన్ లో ఆటోమేటిగ్గా మ్యుటేషన్ అయిపోతుందన్నారు. ఈ ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల కోసం ఉంటాయి.. ప్రజలకు మేలు చేసే దిశగా ఉంటాయి అని విన్నవిస్తున్నాను. సర్వే రాళ్లపై వైఎస్సార్ బొమ్మ ఉంది అంటున్నారు వాట్ ఈజ్ రాంగ్.. చిన్న చిన్న విషయాలు వెతికేందుకు పనికి వస్తారు కానీ ఏనాడయినా ప్రయోజనకరం అయిన పని ఒక్క పని చేశారా ? అందుచేత ఈ అసత్య ప్రచారాలనూ, అబద్ధపు ప్రచారాలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అందుకే మీకు కామన్ ఐడియాలజీ లేదని అంటున్నాను.. మీరు బీజేపీతో అంటకాగుతున్నారు. అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

# గీతక్కకు గిరిజనులు గోడు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతూనే వారికి అప్పటికే ఉన్న అనేక పథకాల్లో కోత పెట్టడాన్ని గిరిజన గూడేలు సహించలేకపోతున్నాయి. మారుమూల పల్లెల్లో ఉండే తమ బతుకులు ఎలాగూ పోయాయి..కనీసం తమ పిల్లల్కెనా ఉన్నత విద్యావంతులవుతారనే వారి కోరికకు వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచింది. అరకు పార్లమెంట్ పరిధిలోని పాలకొండ, రంపచోడవరం, అరకు, పాడేరు, సాలూరు, పార్లతీపురం, కురుపాం పరిధిలో ఈ ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యం..అధికార యంత్రాంగం వైఖరి ఫలితంగా అనేక మంది గిరిజన విద్యార్థులు వెనకబడిపోయారు. అందుకే ఈ సారి తాము వైసీపీకి ఓటేయమని, ఎంపీగా బరిలో ఉన్న కొత్తపల్లి గీతకే మద్దతు పలుకుతామని వారంతా ఘంటాపథంగా చెబుతున్నారు. కేంద్రంలో ఆమెకున్న పలుకుబడితో కనీసం సెంట్రల్ పథకాల్కెనా అమలయ్యేలా చూస్తారని వారి నమ్మకం కావచ్చు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే డబుల్ ఇంజిన్ సర్కార్ సాయంతో నిధుల్ని రాబెడతారనే భావన కావచ్చు. వైసీపీ హయాంలో తామెంతగా నష్టపోయిందీ..ఇప్పుడు తమింటికి ఓట్లకోసం వస్తున్న ప్రజాప్రతినిధులకు చెబుతున్నారు.

### సీట్లేవి మామా?

ఏపీలో ఒకేసారి 14వైద్య కళాశాలలు ఏర్పాటు చేయిస్తున్నామంటూ వైసీపీ నేతలు గొప్పలు చెప్పుకొంటున్నారు. ఇప్పటికీ అవి అందుబాట్లోకి రాలేదు. ఆ విషయం పక్కన పెడితే ఆ కళాశాలల్లో కేవలం 50శాతం సీట్లే విద్యార్థులకు. మిగతా 50శాతం సీట్లు అమ్ముకుంటార. ఎస్టీలు సీట్లు కొనుక్కునే స్తోమత ఉంటుందా అనేది ప్రభుత్వాలకు తెలియదా..అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి ఉచితంగా ఇళ్లు ఇచ్చామని చెబుతున్న వైసీపీ నేతలు ఏపీలో ఎక్కడ్కెనా ఒక్కచోట్కెనా పేద ఎస్టీలకు స్థలాలిచ్చారో చెప్పాలంటూ బడుగులు ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా గత ప్రభుత్వాల హయాంలో ప్రైవేట్‌గా పీజీలు చేస్తే సర్కారే ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. ఆ పథకానికి తూట్లు పొడిచేశారు. ఆర్థికంగా స్తోమత లేని ఎస్టీ విద్యార్థులు పై చదువులకు అవకాశం లేకుండా పోయింది. ఏడు నియోజకవర్గాల్లో ఇలాంటి విద్యార్థుల లెక్కలు అడిగితే సమాధానం చెప్పే అధికారే లేరంటే నమ్మండి. మాకేమీ తెలియదంటూ తప్పించుకుంటున్నారని సాక్ష్యాత్తూ బాధిత విద్యార్థులే చెబుతున్నారు.

### హాస్టళ్లకు సున్నాలే లేవు

గిరిజన విద్యార్థుల హాస్టళ్ల పరిస్థితి చెప్పనలది కాదు. వసతి గృహాలకు కనీసం సున్నాలు కూడా వేయడం లేదు. కనీస సౌకర్యాలు ఇక్కడ మృగ్యమే. కొన్ని చోట్ల విద్యార్థులకు తలకు రాసేందుకు కొబ్బరి నూనెకు డబ్బులు కూడా ఇవ్వడం లేదు. నాడు%-%నేడు పనులంటూ హడావుడి చేసినా అది కొన్నిచోట్లకే పరిమితమైంది. విద్యా సంవత్సరం ఆఖరులో పనులు చేపట్టి స్కూళ్లు, కళాశాలలు తెరిచే సమయానికి పనులు పూర్తవ్వాలన్నది లక్ష్యం కాగా అసలు పనులే మొదలెట్టని గృహాలెన్నో ఆయా నియోజకవర్గాల్లో ఉన్నాయి. అదే విధంగా సివిల్స్‌కు ప్రిపేరయ్యే వారికి రూ.30వేల నుంచి రూ.1.2లక్షల వరకు గతంలో నిధుల సాయం చేసేవారు. పుస్తకాల కొనుగోలు కోసం మరికొంత సాయం చేసేవారు. ఇప్పుడీ పథకం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మరో బాధాకరమైన విషయం ఏంటంటే గత ఐదేళ్లలో స్టడీ సర్కిళ్లనూ నిర్వీర్యం చేసేశారు. విదేశీ విద్యకు వెళ్లే వారికీ కొర్రీలు పెడుతున్నారు. ఇన్నేళ్లలో ఎంతమందికి లబ్ధి చేకూర్చారంటే లెక్కలు చెప్పలేని పరిస్థితి.

### కేంద్ర నిధులేమవుతున్నాయి?

పేద గిరిజన విద్యార్థుల సంక్షేమం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజనాభివృద్ధి పథకం పేరిట అన్ని రాష్ట్రాలకు నిధులిస్తోంది. అయితే ఏపీ విషయంలో మాత్రం ఆ నిధులన్నీ ఇతర సంక్షేమ పథకాలకు తరలిపోయాయి. అణగారిన వర్గాలకు స్వయం ఉపాధి పథకాల ఊసే లేదు. కొండ శిఖర గ్రామాల్లోని సాగు కోసం కనీసం సెంటు భూమైనా ఇవ్వలేకపోయిందీ ప్రభుత్వం. అంతేకాకుండా బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పరిస్థితేంటో ఈ రాష్ట్రంలో అందరికీ తెలిసిందే. అంబేద్కర్ స్టడీ సర్కిళ్లనూ నిర్వీర్యం చేసేశారనే ఆరోపణలకు ఎవరు సమాధానం చెబుతారు. అందుకే ఇప్పుడంతా చెబుతున్నారు..మా గీతమ్మకే మా ఓటు అని. అరకు కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత కచ్చితంగా గెలిచి తీరుతారని, ఆమె తన సొంత నిధులతో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గిరిజనులు గుర్తు చేస్తున్నారు. రెండోసారి కూడా ఆమె ఎంపీగా వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఆశగా చూస్తున్నారు.

## నవరత్నాలతో ప్రతి ఇంటికి
# సంక్షేమం అందించిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

పాతపట్నం వైకాపా అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేట మండలంలోని దబ్బపాడు, తురకపేట, కృష్ణాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ అభివృద్ధి పథకా లను వివరిస్తూ ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం అని తెలిపారు. కరోనా విప‘త్కర పరిస్థితులు ఒక వైపు.. ఆర్థిక ఇబ్బందులు మరో వైపు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. పథకాల వల్ల మేలు జరిగి ఉంటేనే మద్దతు ఇవ్వండని చెబుతున్న దమ్మున్న నాయ కుడు జగనన్న అని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి మరోసారి మద్దతు తెలపాలని కోరారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను ఆశీర్వదించాలన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబును నమ్మితే..గోవిందా.. గోవిందా

(మొదటి పేజీ తరువాయి)

హామీ నెరవేర్చకుండా గోవిందా గోవిందా చేశాడని ఎద్దేవా చేశారు. ఇప్పుడు సూపర్ 6, సూపర్ 7 , అంటూ దొంగ హామీలతో ఇంటి ఇంటికి బంగారం, బెంజ్ కారు అంటూ ప్రజలను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాలనలో వర్షాలు పడక, రిజర్వాయర్లలో నీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వైసీపీ పాలనలో 2 లక్షల 70 వేల కోట్లు సంక్షేమ అందించామని, ఎవరి వల్ల మంచి జరిగిందో, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. వైసీపీ పొందుపరిచిన మేనిఫెస్టో అమలు, పౌర సేవలు, సంక్షేమ పథకాలు ఇంటికి రావాలంటే జగన్ అధికారంలో ఉంటేనే అమలవుతుందన్నారు. ఏ నెలలో ఏ పథకం వస్తుందో సంవత్సరం ముందే క్యాలెండర్ విడుదల చేసి వాటిని అమలు చేస్తామని, 2024 నూతన మేనిఫెస్టోను వివరించారు.175 కు 175 అసెంబ్లీ, 25 కు 25 పార్లమెంట్ స్థానాలను గెలిపించాలని కోరారు. వైసీపీ నుంచి స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంటు స్థానానికి బూడి ముత్యాల నాయుడును భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, గుడివాడ అమర్నాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# నామినేషన్ ర్యాలీ స్ఫూర్తితో.. విజయోత్సవ ర్యాలీ దిశగా..

(మొదటి పేజీ తరువాయి)

గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ఇంటింటా ప్రచారాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో అమలులోకి తెచ్చిన నవరత్నాలు సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మరింత ముఖ్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చెబుతూ ఇటీవల పార్టీ పరంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరచబడిన అంశాలను కూలంకుషంగా ప్రజలకు వివరిస్తూ ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరుతున్న లబ్ధిని వివరించడంతో పాటు తాను కూడా మీ కుటుంబంలో ఒక సభ్యుడు నేను నికార్సైన గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తిగా మీ కష్టసుఖాలను ఎల్లవేళలా తనవిగా భావించి ముందుకు పోతున్నానని చెప్పడంతో ఆయా వర్గాల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. ఏది ఏమైనా ఎన్నికలనాట రాజన్న దొర ప్రచార తీరు అలాగే ముఖ్యమైన వర్గాలను తన వైపు మలుచుకోవడంలో వ్యూహాత్మక అడుగులు సఫలీకృతం అవుతున్నాయని ఇదే ఆయన గెలుపుకు తొలిమెట్టుగా భావించాల్సి ఉంటుందని తెలపండిన నేతలు విశ్లేషిస్తున్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సుడిగాలి పర్యటన జరిపి ప్రజల ఆశీస్సులను పొందడం కనిపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా వైసీపీ ప్రచారం



**పరవాడ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో గల ముత్యాలమ్మపాలెం , నాయుడు పాలెం పంచాయతీ లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పిటిసి పైల సన్యాసిరాజుల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జేఏసీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు పాల్గొని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లిమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు ని మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ ని గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్బి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజన ముత్యాలయ్య, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణ బాబు, దాదా నాయుడు, కన్నూరు అయ్యబాబు, రాజన సత్యనారాయణ, చిన్న మసేను, స్పీడ్ మసేను, స్కూటర్ మసేను, బొంది మహేష్, సంమింగ హరీష్, నంబారి, వై.సి.పి ముఖ్య నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంటా వ్యాఖ్యలు సరికాదు
# ఆనందపురం మండల పార్టీ బ్రంక సత్యం



**అనందపురం, ఏప్రిల్ 29, మేజన్‌న్యూస్:** ఎన్నికల సమయంలో హడావిడిగా వచ్చి ఓటర్లను మోసం చేసేందుకు మరల ఓట్ల కోసం మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని, ఇన్నాళ్లో కనిపించిన గంట శ్రీనివాసరావు ఈరోజు అవంతి శ్రీను పై అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం సరికాదని, అవంతి శ్రీను పై బురద చల్లడం తగదని ప్రజా సమస్యల తెలుసుకోవడానికి గడపగడపకు కార్యక్రమం ద్వారా భీమిలి నియోజవర్గంలో ప్రతి గడపను అవంతి శ్రీను అడుగుపెట్టి ప్రజల అవసరాలను తెలుసుకున్నారని ఈ విధంగా గుర్తు చేశారు.ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం తెలిపారు సోమవారం మండల వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ప్రజలకు సమస్యలు వచ్చేటప్పుడు కనిపించని నాయకులు గంటా ఇప్పుడు అధికార పార్టీ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించడానికి ఆయనకి ఎటువంటి అర్హత ఉందని ఎటువంటి అర్హత ఉందనీ, హుదూద్ లాంటి విపత్కర సమయంలో కనిపించిన నాయకులు ఇప్పుడు కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు ఇప్పటివరకు భీమిలిలో 62 పంచాయతీల్లో సొంత నిధులతో ఎటువంటి అభివృద్ధి చేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డికి రాయితో దాడి జరిగితే గులకరాయికే హడావిడి చేస్తున్నారని చెప్తున్నారని చాలా పార్టీలు రాష్ట్ర ముఖ్యమంత్రి పై దాడి జరిగితే అన్ని పార్టీ నాయకులు ఖండించారని మీడియా మొహంగా మీడియా ముఖంగా తెలిపారు అలాగే కరోనా లాంటి సమయంలో ఎక్కడా కనిపించని నాయకులు ఈరోజు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఐదు సంవత్స రాలు కాలంలో అభివృద్ధిని ఎంత చేసామో ప్రజలే మీకు సమాధానం చెప్తారని తెలిపారు. మండలంలో 62 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరాల కావాలంటే సమాచార హక్కు చట్టం ద్వారా నిజ నిజాలు తెలుసుకోవాలని అలాగే ఏడు కోట్ల 38 లక్షల రూపాయలతో ఆనందపురం బోని రోడ్ పనులు చేశామని ఇప్పటివరకు మండలంలో మీరు ఎటువంటి ప్రభుత్వ కళాశాలలు కూడా తీసి రాలేకపోయారని ప్రచార సమయంలో మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడటం సమంజసం అని పేదవాడికి అండగా ఉంటున్న ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని మీరు నిజంగా సేవ చేసే దృక్పథంతో రాజకీయాలకు వచ్చినట్లయితే మీరు చేసిన అభివృద్ధి జనాలకు చూపించండి అని బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని రాష్ట్ర మొత్తం మీద 90 శాతం హామీలను నిలబెట్టుకున్నామని అనేక వైద్య కళాశాలలో హాస్పిటల్స్ కట్టించామని, ఈ విధంగా గుర్తు చేశారు అలాగే భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చూసి మాట్లాడటం నేర్చుకోవాలని ఆయన వ్యాఖ్యలను మండల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు , మాజీ మార్కెట్ చైర్మన్ పిన్నింటి రమణ, , బొట్టరామకృష్ణ , సర్పంచులు బి ఆర్ బి నాయుడు, రమణ, కోన శ్రీను, అప్పలస్వామి నాయుడు యూత్ ప్రెసిడెంట్ స్వామి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపికి మోసా అప్పలరాజు రాజీనామా



పాయకరావుపేట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: బిజెపి మత్స్యకార ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు మోసా అప్పలరాజు బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేర కు తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలికి మెయిల్ లో పంపారు. ఈ సందర్భంగా మోసా అప్పలరాజు మాట్లాడుతూ బిజెపిలో మత్స్యకా రులకు సరైన న్యాయం జరగకపోవడం, గతంలో మత్స్యకారులకు అన్యాయం చేసిన తెలు గుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం,విధి విధానాలులేని జనసేనతో కలవడం, కూటమి మేనిఫెస్టోలో మత్స్యకారులకు ప్రాధాన్యత లేకపోవడం వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.ఏ పార్టీలో చేరేది తదుపరి కార్యాచరణ మత్స్యకార నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాను తెలిపారు.

## కుళాయిల్లో త్రాగు నీరుకు బదులు మురికి నీరు



పాయకరావుపేట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: పాయకరావుపేట పట్టణంలో బృందావనంలో ఇంటింటికి త్రాగునీటి సరఫరా కోసం వేసిన కుళాయిల్లో పలు చోట్ల త్రాగు నీరుకి బదులు మురికి నీరు దర్శనమిస్తుంది.పదే పదే కుళాయిల్లో మురికి నీరు రావడంతో ఆ ప్రాంతవాసులు నానా అవస్థలు పడుతున్నారు.మురికి నీరు త్రాగడం వల్ల అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి సురక్షితమైన త్రాగు నీటిని సరఫరా చేసి తమ ఆరోగ్యాలను పరిరక్షించాలని అక్కడ వారు కోరుతున్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తా

### జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జె.డి లక్ష్మీనారాయణ



మాధవధార, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: ప్రజలు తనకు అవకాశం ఇస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ అభ్యర్థి లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. సోమవారం మురళి నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి జై భారత్ మేనిఫెస్టోను వివరించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల రవాణాను అరికడతా నన్నారు. స్టీల్ ప్లాంట్ రక్షించుకోవడంలో హైకోర్టు నుండి స్టే ఉత్తర్వులు అమ్మకానికి గనుల కేటాయింపుకు సంబంధించినది కోర్టు నుండి వచ్చిందంటే అది ప్రజాశాంతి పార్టీ కే.ఏ పాల్ గారు చలవే అని గుర్తు చేశారు.

## టీడీపీకి మద్దతు ప్రకటించిన యాదవులు, సగరులు



నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గృహములో పలువురు సంఘాలు టిడిపికి మద్దతు ప్రకటించారు. నాతవరం మండలం నుంచి భారీగా తరలి వచ్చిన యాదవ కుటుంబాలు రజక కుటుంబాలు అయ్యన్న సతీమణి పద్మావతి సమక్షంలో మద్దతు ప్రకటించాయి. అయ్యన్నపాత్రుడు సమక్షంలో నియోజకవర్గంలో సుమారు 5 వేలు మంది ఉన్న సగరులు టిడిపి కు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మాకు మద్దతు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు అందరికీ అండగా ఉంటామని ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మీ అందరికీ ఆమోదయోగ్యమైన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో విడుదల అవుతుందని దాని ద్వారా బడుగు బలహీన వర్గాల అందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అద్భుతంగా అందుతాయని పెన్షన్ 4 వేలు అందుతాయని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని నర్సీపట్నం నియోజకవర్గంలో 30 వేలకు పైపడి మెజార్టీ వస్తుందని ఆమె దీమ వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకం

### రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్



పాడేరు, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులు పాత్ర కీలకమని అరుకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి, ఐటీడీఏ పీవో వి .అభిషేక్ స్పష్టం చేశారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్ లో ఏర్పాటు, ఈవీఎంల కమిషనింగ్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంల సక్రమంగా పనిచేయకపోతే సెక్టార్ అధికారులకు ఫోన్ చేస్తారని చెప్పారు. వెంటనే స్పందించి సంబంధిత పరికరాన్ని మార్చాలని సూచించారు. ఫోల్ పర్సంటేజ్ ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి నియమించాలని చెప్పారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు ముగించాలని చెప్పారు. ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ డి సి వి . వి.ఎస్ శర్మ, తాసిల్దారులు బి. రవికుమార్, రాజా రామ్మోహన్ రావు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు గెలుపు కోసం కట్టుబడి పని చేద్దాం

- పార్టీ శ్రేణులకు పైలా ప్రసాదరావు పిలుపు
- పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది
- మాడుగుల కూటమి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి



దేవరాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: పార్టీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మాడుగుల లో ఓటమి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి గెలుపు కోసం కట్టుబడి పని చేద్దామని నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. దేవరాపల్లిలో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని నాలుగు మండలాల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు, రైతుల మార్కెట్ వసతుల ఏర్పాటుపై సిఎం రమేష్ తో చర్చించానన్నారు.

మాడుగులను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని పైలాకు సీఎం రమేష్ హామీ ఇచ్చారన్నారు. సిఎం రమేష్, బండారుల గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ శ్రేణులకు పైలా స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే నా ఆశయమని దీనికి యువనేత నారా లోకేష్ కూడా భరోసా ఇచ్చారని అన్నారు. టికెట్ కోసం ఆఖరి క్షణం వరకు కృషి చేశానని, పోరాడానని చెప్పారు. అంతిమంగా ఓటమిపాలై మీ ముందు దోషిగా నిలబడ్డానన్నారు. అయితే మాడుగుల నియోజకవర్గానికి మేలు జరగనుందన్న సంతృప్తి నాకు మిగిలిందని ప్రసాదరావు అన్నారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తలు నాకు మద్దతు ఇవ్వడంతో పాటు ఆర్థికంగా కూడా చేయూతను అందిస్తానని కొండంత అండగా నిలిచారన్నారు. వారి అభిమానంను ఎన్నటికీ మరువలేనన్నారు. నన్ను నమ్ముకున్న వారికి ఎన్నడూ అన్యాయం జరగనీయనని ప్రసాదరావు లఅన్నారు. ప్రసాదరావును కలిసిన బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మా అల్లుడు పైలా ప్రసాదరావు 15సంవత్సరాల కష్టం ఊరికినే పోదని, త్వరలోనే కష్టానికి తగిన సముచిత స్థానం పార్టీ కల్పించబోతుందని బండారు భరోసా ఇచ్చారు.ప్రసాదరావుకు జరిగిన అన్యాయం పట్ల అభ్యర్థిగా నేనుకూడా బాధపడుతున్నానన్నారు. పైలాకు అధిష్టానం టికెట్ కేటాయించిందంటే అధినేత దృష్టిలో ఆయనకు ఎంతటి చక్కనిస్థానం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. పార్టీ పెద్దలు ఇచ్చిన హామీని నా మాటగా ఇక్కడ తెలియపరచానని బండారుకు స్పష్టం చేశారు.

**పైలా సమక్షంలో టిడిపి లో చేరిన వైసీపీ నాయకులు**

టిడిపి నాయకుడు పైలా ప్రసాదరావు సమక్షంలో కె.కోటపాడు మండలం వైసీపీ నాయకులు కొట్టాన సూరిదేముడు, జామి బుచ్చిరాజు, సింగంపల్లి గణేష్, జూరెడ్డి అప్పలనాయుడు, రామిరెడ్డి త్రినాధనాయుడు తదితరులు టిడిపిలో చేరారు. వారిని టిడిపి అభ్యర్థి,మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వైసీపీ నేతలను కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రాయపు రెడ్డి కృష్ణ, రొంగలి మహేష్, బొడ్డు అక్కు నాయుడు, పోతల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు బాసటగా వైసీపీ మేనిఫెస్టో

### జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తుందని వారి అభ్యున్నతికి నిలవెత్తు నిదర్శనంగా ఉందని పాడేరు శాసనసభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. అరకు వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్య లింగం గారితో కలిసి నిర్వహించిన సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... మేనిఫెస్టో ను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ లా భావించి 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కె దక్కుతుంది, 2024 మేనిఫెస్టోలో కూడా 2019 మేనిఫెస్టో అంశాలను కొనసాగిస్తూనే అదనంగా కొన్ని అంశాలను చేర్చారన్నారు. చేర్చినటువంటి అంశంలో సంక్షేమం అభివృద్ధి రెండు మిళితమై ఉన్నాయని చెప్పారు. విద్యకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని చెప్పేందుకు అమ్మబడే సాక్ష్యమని అన్నారు. అమ్మఒడి పథకాన్ని కొనసాగిస్తూ అదనంగా మరొక రెండు వేలు జోడించి మొత్తం రూ.17,000 ఆ పథకం కింద వైఎస్ఆర్సిపి ఇవ్వబోతుందని చెప్పారు. ఇందులో రూ. 15000 తల్లుల ఖాతాలోకి వేస్తూ రూ.2000 పాఠశాలల మెయింటినెన్స్ కింద కేటాయించినట్లు తెలిపారు. రాజన్న ఆశయాలను కొనసాగించే దిశగా రైతు భరోసాను ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి గారు ఈ ఎన్నికల్లో వాటిని కొనసాగిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు రైతు భరోసా కింద ఇచ్చే రూ 13,500 లను, రూ.16000 చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఈ మేనిఫెస్టో ద్వారా జగన్మోహన్ రెడ్డి గారి సంకేతం ఇచ్చారన్నారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించిన జగన్మోహన్ రెడ్డి గారు అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు అందించే పెన్షన్ దశలవారీగా రూ.3000 పెంచుకుంటూ వచ్చారని రేపు మళ్ళీ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి రూ.3500 ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి గారిని ఆయన చేసిన పనుల పట్ల ప్రజలు నమ్మకంగా ఉన్నారు కాబట్టే అదే మేనిఫెస్టోను కొనసాగిస్తూ కొన్ని అదనంగా చేర్చడం జరిగిందని తెలిపారు. నాలుగు పోర్టులు, భోగాపురం ఎయిర్పోర్ట్, పోలవరం ప్రాజెక్ట్ వంటి వాటిని వేటిని విస్మరించబోమని అన్నారు.

**టీడీపీ జనసేన బిజెపి కూటమి హామీలు అమలు సాధ్యమా?**

సంక్షేమానికి తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలు ఈరోజు రాష్ట్ర బడ్జెట్ కి మించి తప్పుడు హామీలు ఇస్తున్నారని వారిచ్చే హామీలను ఎలా నెరవేరుస్తారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్ల పొంది అధికారంలోకి రావాలని తప్పుడు మార్గాలను టిడిపి, జనసేన, బిజెపి అనుసరిస్తున్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ కంటే మూడు వంతులు ఎక్కువగా కూటమి ప్రకటించిన మేనిఫెస్టోకు ఖర్చు అవుతుందని ఈ నేపథ్యంలో ఆ హామీలను ఎలా అమలు చేయగలుగుతారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన నిభంధనల మేరకే ఎన్నికల నిర్వహణ

### సాధారణ పరిశీలకులు కె. వివేకనందన్



రంపచోడవరం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకే నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించటానికి సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. వివేకనందన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేసారు. సోమవారం పాడేరు లోని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నుండి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోటీలో ఉన్న 12 మంది అభ్యర్థులు, వారి ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి 518 ఈవీఎంలు, 518 వివి ప్యాడ్లు పంపించడం జరిగిందని, వాటిని రంపచోడవరం గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలో గల స్ట్రాంగ్ రూములో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరిచి సీలు వేయడం జరిగిందని తెలిపారు. మే ఒకటో తారీఖున రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ ఏజంట్లకు, కౌంటింగ్ ఏజెంట్లకు పాసులు జారీ చేయాలని ఆర్ ఓను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములో సిసి టీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని, 24- 7 ప్రతిష్టాత్మకమైన భద్రత కల్పించడం జరిగిందని వివరించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటు హక్కు వినియో గించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చేనెల మూడు నాలుగు ఐదు తేదీలలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కమీషనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలు వీడియో గ్రాఫింగ్ చేయించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి యం. విజయ సునీత మాట్లాడుతూ 399 పోలింగ్ కేంద్రాల ఫరిధిలో 100 మీటర్ల లోపు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారం చేయరాదన్నారు. మే నెల 13వ తారీకు ఉదయం 05.30 గంటలకు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. మే నెల 13వ తారీకు ఉదయం ఏడు గంటల నుండి సాయంకాలం నాలుగు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లు 399 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజున తప్పనిసారిగా ప్రకటించాలన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఐడి ప్రూఫ్లలో ఒక ప్రూఫ్ ను చూపించి ఓటు హక్కు వినియోగిం చుకోవచ్చున్నారు. రంపచోడవరం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరిం చారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో రంపచోడవరం నుండి తాసిల్దార్ ఎ. కృష్ణ జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్, శివ, రాజు, విశ్వనాథ్, బాలాజీ, చైతన్య, సరిత, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డలుప్పి వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్సిపిలో చేరిక
- 13,15 వార్డుల్లో జోగారావు ప్రచారం



పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: పార్వతిపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఒకవైపు ప్రచారంలోనూ మరోవైపు ఇతర పార్టీల నుండి వ్యవస్థల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చేరుతుండడంతో వారిని పార్టీలోకి ఆహ్వానించే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. సోమవారం ఉదయం సీతానగరం మండలం గద్దలొప్పి పంచాయతీ గ్రామానికి చెందిన వాలంటీర్లు అందరూ తమ ఉద్యోగాలకు రాజీనామా పత్రాలను మండల ఎంపీడీవో నాకు సమర్పించి వెనువెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ జోగారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. వాలంటీర్లు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రభుత్వ కార్యక్రమాలను చిత్తశుద్ధితో ఇంటింటికి తీసుకువెళ్లి పెద్దల ఆశీర్వాదం పొందుతూ ఉద్యోగ తృప్తిని పొందామని ప్రస్తుతం అది లేకుండా ఎన్నికల నియమాలలో తెలుగుదేశం పార్టీ పుట్టిల యత్నాలను ప్రదర్శించి నిలువరించిందని ఆ విషయాన్ని జీర్ణించుకోలేక ఉద్యోగాలకు రాజీనామా చేసి జగన్ పార్టీలో చేరామని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని భరోసా ఇవ్వడం గమనార్హం.

**మంచి మనసుతో దీవించండి.. అలజంగి**

పెద్దలారా విజ్ఞులారా మంచి మనసుతో దీవించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిపించి మరో మారు ప్రజల సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అలజంగి జోగారావు అభ్యర్థించారు. సోమవారం ఉదయం పట్టణంలోని 13,15 వార్డుల్లో సుడిగాలి పర్యటనలు చేపడుతూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని వివరించడంతో పాటు రానున్న ఎన్నికల్లో మరో అవకాశం కల్పిస్తే చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేస్తూ ముఖ్యంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి మీ కుటుంబాలకు నియోజకవర్గానికి మేలు చేశానన్న నమ్మకం ఉంటేనే మరో అవకాశం ఇవ్వాలని ధైర్యంగా పిలుపునిస్తూ ప్రజలను ఆకట్టుకోవడం కనిపించింది. ప్రచార కార్యక్రమంలో అడుగడుగునా జోగారావుకు ప్రజలు మద్దతు పలుకుతూ ఎక్కడికక్కడే జయ జయ నినాదాలు పలుకుతూ హారతులు ఇస్తూ సాదరముగా ఆహ్వానించి ఆశీర్వదించుకున్నంతో క్యాడర్లో జోష్ మరింత పెరిగి ప్రచార జోరును పెంచారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిల్ సభ్యులు చీకటి అనురాధ వండాల కృపాబాయి లతో ఎగిరెడ్డి భాస్కరరావు నేతాజీలు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్లు ఇతర వార్డుల కౌన్సిల్ సభ్యులు ఆయా ప్రాంత పార్టీ కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీపీఎం విస్తృత ప్రచారం



డుంబ్రిగుడ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సకు ఓటేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని సాగర పంచాయతీ సిమిలిగూడ, ముగ్గి గుడ, వసబంధ గ్రామంలో ఆ పార్టీ నాయకులు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. అనంతరం గసభ పంచాయతీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, సీనియర్ నాయకుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా సిమ్లిగుడ, వసబంధ గ్రామంలో రోడ్డు సౌకర్యం వచ్చిందని గుర్తు చేశారు. గిరిజన హక్కులు, చట్టాల కోసం, వాటి రక్షణ కోసం సిపిఎం నాయకులు పనిచేస్తారని అటువంటి సిపిఎం బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని హెూటళ్లను వారు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి సత్యనారాయణ, కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.

## చోడవరంలో టీడీపీ ముమ్మర ప్రచారం



చోడవరం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: చోడవరం మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి మమ్మర్ ప్రచారం నిర్వహించారు. టిడిపి,బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి కే ఎస్ ఎం ఎస్ ఎన్ రాజు సోమవారం ఒక్కరోజే 13 గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అడ్డూరు, దుడ్డిపాలెం, నరసాపురం, సీమనాపల్లి, రాయపు రాజుపేట, గంధవరం,ముద్దుర్తి, వెంకన్నపాలెం, భోగాపురం, అంబేద్కర్, గోవాడ, గజపతినగరం, జుత్తాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. టిడిపి ఇప్పటికే హామీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కనీ శెట్టి మత్స్యరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, కనిశెట్టి రామునాయుడు ఏడువాక లక్ష్మణ్ కుమార్, వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, వేగి వాసు,బొడ్డేడ రాము నాయుడు, కేదారిశెట్టి గుప్తా ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సాదర స్వాగతం పలికారు.

## కూటమి అభ్యర్థులకు మద్దతుగా నర్సీపట్నం యాదవ సంఘం ప్రచారం



నర్సీపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: నర్సీపట్నం యాదవ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడుకు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు మద్దతుగా ప్రచారాన్ని ప్రారంభించారు. సోమవారం గొలుగొండ మండలంలోని పోలవరం, ఎరకంపేట, అమ్మపేట, చోద్యం, ఏ ఎల్ పురం, పాత కేడీపేట ఎర్రవరం గ్రామాలలో నర్సీపట్నం యాదవ సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి నరసింగరావు యాదవ్ ( వంశీ మాస్టర్ ) మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గాన్ని అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యాదవులకు సముచిత స్థానం కల్పిస్తామని అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో తెలుగు యాదవ మహాసభ అధికార ప్రతినిధి పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్, నర్సీపట్నం యాదవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి నూకరాజు యాదవ్, టిడిపి నాయకులు పక్కుర్తి వెంకటరమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయాలను ఖచ్చితంగా లెక్కించాలి

- ప్రకటనలు, చెల్లింపు వార్తలపై నిరంతర నిఘా
- పార్లమెంటరీ వ్యయ పరిశీలకులు గురు కరణ్ సింగ్



పాడేరు, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా విధులు విర్వర్తించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు గురు కరణ్ సింగ్ సూచించారు. సోమవారం జిల్లాకు చేరుకున్న ఆయనను కలక్టర్ ఎం. విజయ సునీత, ఎస్.పి. తుహిన్ సిన్హా, డిఆర్ఓ బి. పద్మావతి కలక్టరేట్ వద్ద స్వాగతం పలికారు. అనంతరం కలక్టర్ చాంబర్ లో ఎన్నికల నిర్వహణ గూర్చి చర్చించారు. తదుపరి జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గురు కరణ్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వ్యయాల వివరాలను ఖచ్చితత్వంతో లెక్కించాలని, పోటీలో ఉండే అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసా కూడా ఎన్నికల వ్యయంలోకే వస్తుందని, వాటిపై ఏఈఓలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల వ్యయం లెక్కింపులో పనిచేసే బృందాల నుంచి ఎప్పటికపుడు వివరాలు సేకరించాలని, వాటిని సంబంధిత పట్టికల ద్వారా ఎన్నికల వ్యయ రిజిష్టరులో నమోదుచేయాలని సూచించారు. అదేవిధంగా పత్రికలు, వివిధ చానళ్లలో ప్రసారమైన ప్రకటనలు, చెల్లింపు వార్తలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు విభాగాలు నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. అదే విధంగా వివిధ చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల లైవ్ ను, సి విజిల్ వాహనాల నిఘాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత, ఎస్.పి. తుహిన్ సిన్హా, డిఆర్ఓ బి. పద్మావతి, ఎంసిఎంసి సభ్యులు పి. గోవింద రాజులు, నోడల్ అధికారులు ఎం. శివయ్య, సాయి నవీన్, ఎల్ బి వెంకట రావు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాలకులు మొండి చేయి చూపారు



**రామభద్రాపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇప్పటివం కు పాలకులు మొండి చేయి చూపారని ఉత్తరాంధ్ర సాధన సమితి కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మి నాయుడు ఆరోపించారు మండల కేంద్రాల్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం శ్రీకాకుళం విజయనగరం జిల్లాలో రాష్ట్రాల్లో అత్యంత వెనుకబడిన ప్రాంతాలు మిగిలిపోయామని ఆవేదు వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో అనేక వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వలన వనరులకు సద్వినియోగం చేసుకోలేకపోయాం అన్నారు దీనివలన ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు అన్నారు రాయలసీమ పెత్తందారుల ఎక్కువ లాగా మన ప్రాంతాన్ని మన ప్రాంతాన్ని పరిపాలించడంతో అభివృద్ధి సాధించలేకపోయామన్నారు మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కానీ ఈ సమస్య పరిష్కారం ఆయన అన్నారు ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర సాధన సమితి కో కన్వీనర్ మరపు ధనుంజయ నాడు తదితరులు పాల్గొన్నారు.

### సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి 31వ వార్డులో ప్రచారం



**బొబ్బిలి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆద్వర్యంలో సోమవారం ఉదయం 7:00 గంటలకు బొబ్బిలి పురపాలక సంఘం 31వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరుకావాలని కోరుచున్నాం.

### మోస్పూరిత వాగ్దానాలు నమ్మవద్దు గిరిజన గ్రామాల్లో బేబీ నాయనకు ఘనస్వాగతం



**రామభద్రపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక ఛాన్స్ పేరుతో వెయ్యి తప్పులు చేసి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బొబ్బిలి కోటమి అసెంబ్లీ అభ్యర్థి బేబీ నాయన ఆరోపించారు మండలంలో రావివలస పంచాయతీలో ఉన్న ఆరు చింతలవలస ఇన్ని బరువు పెద్దశ్ లగం గ్రామాల్లో ఆయన సోమవారం సుడిగాలి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంత పాలకులకు గిరిజన సమస్యలు నిర్లక్ష్యం వహించడంతో గిరిజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు కానీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పకుండా గిరిజన గ్రామాల్లో పర్యటించి సమస్యల అక్కడ పరిష్కరిస్తారని అన్నారు అలాగే గిరిజనులు ముఖ్యంగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యతో పాటు తాగునీరు విద్యుత్తు పొడు భూములు పట్టాలు సమస్య పరిష్కరిస్తారని తెలిపారు అలాగే ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ ప్రాంతంలో తాగునీటి తన సొంత నిధులతో మంచినీటి బోర్లు వేయిస్తామన్నారు ఈ సందర్భంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు బేబీ నాయన ముందు ఏకరువూ పెట్టారు అంతకుముందు గిరిజనులు బేబీ ఆయనకు గిరిజన సంప్రదాయం ప్రకారం ఘనస్వాగతం పలికారు ముఖ్యంగా యువత దింసా నృత్యంతో స్వాగతం పలికి మంగళ హారతులు ఇచ్చి పూలదండలతో ముంచుతారు ఈ ప్రపంచంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల రామకృష్ణ మడక తిరుపత నాయుడు కర్రోతి తిరుపతిరావు మాజీ ఎంపీపీ బోయన లొర్ధ మ్మ రావివలస మాజీ సర్పంచ్ జై రావు ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర వసంతులు తిరుపతిరావు బావి రెడ్డి శంకర్రావు మండల తెలుగు యువత అధ్యక్షులు ముల్లు రాంబాబు నరసాపురం సర్పంచ్ కోట వెంకట్ నాయుడు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలతో పాల్గొన్నారు.

## 30వ వార్డులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి ఇంటింటి ప్రచారం

### వైయస్సార్సీపి ప్రభుత్వానికి మద్దతు పలకండి - ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకి మేలు చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 30వ వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఇంట్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి తనను విజయనగరం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్లు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టులు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలి

### : మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పట్టణం లోని పలు కాలువల నిర్మాణం పనులు ను చేపట్టడం కోసం అంచనాలు తయారు చేయాలని సంబంధించిన మున్సిపల్ సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీ, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో గొల్ల వీధి మహారాణిపేట మరియు అప్పయ్య పేట ఏరియాలలో పర్యటించారు. అనంతరం మహారానిపేటలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి తడి, పొడి చెత్తలను శాగ్రిగేషన్ చేయుటను పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్లను డీసిల్టేషన్ చేయాలని మరియు ఖాళీ స్థలముములలో చెత్తలను ఏరివేయించాలని ఆదేశించారు. కాలువలకు అవుట్లెట్లు పోవడానికి సరైన మార్గం చూడాలని వార్డు ఎమినిటీ సెక్రటరీ వారికి ఆదేశించారు. కల్వర్టుల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబందిత మున్సిపల్ అసిస్టెంట్ వారికి ఆదేశించారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల విషయంలో రాజీ వద్దు

### - ఎన్నికల విధుల నిర్వహణ అధికారులు పార్టీ నాయకులకు దూరంగా ఉండాలి
### - ఓటర్ సిల్పుల పంపిణీ కార్యక్రమంలో అధికార సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన తహసీల్దార్ ప్రవల్లిక

**పూసపాటిరేగ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల నిర్వహణలో ఇటువంటి లోపాలు తలెత్తిన సహించేది లేదని తాసిల్దార్ ప్రవల్లిక హెచ్చరించారు. మండలంలోని 72 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన విధుల నిర్వహణపై ఎన్నికల అధికార సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రవల్లిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రవల్లిక మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, రన్నింగ్ వాటర్, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సౌకర్యాలు లేకపోతే ఇప్పటి నుంచే పోలింగ్ కేంద్రాల్లో కెన్ ఐ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని అధికార సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మండలంలో 72 పోలింగ్ కేంద్రాల్లో కూడా ఓటర్ స్లిప్పులను 6వ తేదీ నాటికి ప్రతి ఓటర్ ఇంటికి



వెళ్లి పంపిణీ చేయాలని బూత్ లేబుల్ అధికారి సిబ్బందికి సూచించారు. స్లిప్పులను ఆ ఇంటిలో ఉన్న వయోజన కుటుంబ సభ్యులకే ఇవ్వాల తప్ప వేరే వారికి ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్లిప్పులను ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా వారి ప్రమేయం లేకుండా పంపిణీ చేయాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో అధికార సిబ్బంది దూరంగా ఉండాలని, ఎటువంటి సత్సంబంధాలు కలిగి ఉన్న వారిని వేటు వేసేందుకు చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హెూమ్ వోటింగ్‌పై శిక్షణా కార్యక్రమం



**బొబ్బిలి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** హెూమ్ వోటింగ్ పై సిబ్బంది పూర్తి అవగాహనకలిగి ఉండి చెల్లె విధంగా పోస్టల్ బాలట్ ను వినియోగించుకోనెల పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో జాగర్తలు తీసుకోవాలని రామభద్ర పురం తహసీల్దార్ మరియు ఏ అర్ ఓ సులోచన తెలియ చేశారు. సోమవారం స్థానిక బొబ్బిలి తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో హెూమ్ వోటింగ్ మరియు పోస్టల్ బాలట్ వినియోగంలో అనుసరించాల్సిన విధి విధానాలపై సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. హెూమ్ వోటింగ్ నిర్వహణ అనుసరించాల్సిన విధానాలను ఎలక్షన్ కమిషన్ సూచించిన నిభందనల మేరకు

### చెల్లే విధంగా పోస్టల్ బాలట్‌ను వినియోగించాలి

మాస్టర్ ట్రైనర్ జె సి రాజు హెూమ్ వోటింగ్ కొరకు నియమింపబడ్డ సిబ్బందికి శిక్షణ నిచ్చారు. ఓటువున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, 40 శాతం ఆపైన అంగ వైకల్యం కలిగిన వారు, కోవిడ్ బారిన పడిన వారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వినియోగించుకోలేని వారికొఅకు ఈ హెూమ్ వోటింగ్ విధానాన్ని ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెట్టినదని తెలియచేసారు. వయోభారంతో, వైకల్యం తో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వేయలేమని దరఖాస్తు చేసుకున్న వారి ఇంటివద్దకే పోలింగ్ సిబ్బంది వెళ్లి వారిచే రహస్య వోటింగ్ విధానసన్ని పాటిస్తూ ఓటు వెయిస్తారని తెలియచేసారు. హెూమ్ వోటింగ్ ను మే నెల 7, 8 తేదీలల్లో నిర్వహిస్తారని తెలియచేసారు. అందుకు అనుసరించాల్సిన విధి విధానాలపై పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే మే నెల 5, 6, 7, 8 వ తేదీలల్లో నిర్వహించే పోస్టల్ బాలట్ వినియోగ కేంద్రాలలో తీసుకోవాల్సిన విధానాలపై పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమంలో ప్రవీణ్, శంకర రావు, శ్రీనివాసరావు, ప్రసాదరావు , కర్రీ శ్రీనివాసరావు, ప్రసన్న కుమార్ లు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సురేష్ కుమార్ సెక్టార్ అధికారులు తిరుమల ప్రసాద్, త్రినాథరావు, బిఎల్ఓ లు పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సూర్య విజయనగరం

### రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ అడ్ హక్ కమిటీలో రెడ్డి బాలమురళి కృష్ణ నియామకం

**రేగిడి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాజాం నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ లో పుర్లి గ్రామానికి చెందిన రెడ్డి బాలమురళి కృష్ణను నియమించారు. కమిటీ లో నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.పి. రాజు కి అండగా నిలిచిన జనసేన కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### కబ్జా గురవుతున్న తోటపల్లి కాలువ

#### - అక్రమ కట్టడాలతో దాసరి బంద చెరువుకు గండి
#### - ఖానాల నిర్మాణాలను పై ఆయుకట్టు దారులు ఫిర్యాదు



**తెర్లాం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రైతులకు సాగునీరు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తోటపల్లి కాలువ నిర్మాణం చేపట్టిన సంగతి విదితమే. అందుకు సబందించి వివరాల్లోకి వెళితే.. స్థానిక గ్రామానికి దగ్గర్లో ఏర్పాటు కాబడిన తోటపల్లి కాలువ ద్వారా సాగునీరు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఆనీటిని దాసరి బంద కు రాకుండా కొందరు అక్రమ రాతి కట్టడాలతో ఖానాలు ఏర్పాటుచేయడం వలన దాసరి బంద కు నీరు రాకుండా పంట నష్టం జరుగుతుందని ఆయుకట్టుదారులు తమ ఆందోళన వ్యక్తంచేశారు. స్థానిక గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ అంట్లవార గ్రామానికీ చెందిన కోట అప్పల నాయుడు లు తోటపల్లి కాలువ నీటిని దాసరి బందకు రాకుండా తమ పంటలకు నష్టం జరుగుతుందని ఆయికట్టు దారులు బోను అప్పల నాయుడు బోను అప్పల స్వామి. మెండి కృష్ణ రాము పాతిన వలస రాములు సురేష్ మరికొంతమంది రైతులు తహశీల్దార్ కు బొబ్బిలి ఆర్డీవో లకు ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. అలాగే అక్రమ రాతి కట్టడాలను ఆపి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు.

### ప్రభుత్వ నిబంధన ప్రకారమే పెన్షన్ పంపిణీ



**బాడంగి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా మే, జూన్ నెలలకు గాను ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాల ప్రకారం బాడంగి మండలంపరిధిలో ఉన్న పింఛన్దారులకు పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు సోమవారం ఆయన కార్యాలయంలో సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు, చక్రాల కుర్చీలకు పరిమితమైన వారు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్లను ఇంటింటికి సచివాలయ సిబ్బంది ఒకటో తేదీన అందజేస్తారని చెప్పారు. ఆయా జాబితాలను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలినవారికి నేరుగా డిబిటి విధానం ద్వారా వారి అకౌంట్లో మే ఒకటో తేదీన పెన్షన్ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి పెన్షన్ ఇచ్చే వారి వివరాలు డిబిటీ ద్వారా పెన్షన్ జమ చేసే వారి వివరాలు సచివాలయాలలో ఉంచడం జరుగుతుందన్నారు. డిబిటి విధానంలో 6,636 మంది, డిబిటి కానివారు 2,289 మంది ఉన్నారన్నారు. పెన్షన్ తీసుకోవడానికి ఎవరూ సచివాలయాలు లేదా ఇతర కార్యాలయాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ విషయంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆయన కోరారు.

---

## సూర్య పార్వతీపురం

### వైసీపీ నుండీ టిడిపిలోకి భారీగా చేరికలు



**మక్కువ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని కొయ్యానపేట, చెముడు గ్రామాల నుండీ మాజీ సర్పంచు కొయ్యాన కాశీవిశ్వనాధం, యంపిటిసి చింతల గోపాలకృష్ణ మూర్తి వారి, వారి అనుచరులుతో సోమవారం పాచిపెంట మండలంలోని పనుకువలస గ్రామంలోని ఎన్నికల ప్రచారంలో ఉన్న కూటమి యంయల్ఏ అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆమె సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి టీడీపీ కండువా వేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్ని కుయోక్తులు పన్నిన, ఎన్నిరకాలుగా ప్రజలను మభ్యపెట్టాలని చూసిన, వైసీపీ పాలనపై రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని మళ్ళీ నారా చంద్రబాబునాయుడును సీయంగా చేయడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. అదే విధంగా ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరేరు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ కొయ్యాన కాశీవిశ్వనాధం, యంపిటిసి చింతల గోపాలకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడువల్లే సాధ్యమౌతుందని నమ్మకం తోనే పార్టీలో చేరడం జరిగిందని, ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అభివృద్ధి అనే విషయం అంటే ఏంటో ఆయనకు తెలిసినట్లు లేదని, డబ్బులు ఇవ్వడమే అభివృద్ధి, సంక్షేమం అనుకుంటున్నారని వారు దుయబట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు, గొంగాడ భూషణ్, బి గౌరిశంకరర్రావు, చింతల తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోగ నిర్ధారణ పరీక్షలు సకాలంలో నిర్వహించాలి

### - జిల్లామలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి
### - వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు అందజేసిన డి ఎంఓ జగన్మోహనరావు

**గరుగుబిల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రోగనిర్ధారణ పరీక్షలు సకాలంలో నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు ఆదేశించారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సహాయం నిమిత్తం వచ్చిన వారితో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జ్వర లక్షణాలతో అప్పుడే అక్కడకు వచ్చిన ఒక పాపకు ల్యాబ్ సిబ్బందిచే నిర్ధారణ పరీక్షలు చేయించి వాటి ఫలితాలను పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి మాతాశిశు సంరక్షణ కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహన రావు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపధ్యంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ మొదలగు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఓఆర్ఎస్ అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. గర్భిణీలకు, దీర్ఘకాలిక రోగులకు సాధ్యమైనంతవరకు వారి పరిధిలోనే ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలన్నారు.



క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టాలన్నారు. ల్యాబ్ రికార్డులు ఎం ఎఫ్7, ఎంఎఫ్9 తనిఖీ చేశారు. బయట ఉష్ణోగ్ర తలు ఎక్కువగా ఉన్నందున బుధ, శని వారాల్లో నిర్వహించే వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలను గ్రామాల్లో త్వరగా నిర్వహించా లన్నారు. ఆసుపత్రిలో అత్యవసర ప్రాథమిక చికిత్స సిద్ధంగా ఉంచాలన్నారు. ఇన్వర్టర్, బ్యాటరీ పనితీరును ఎప్పటికపుడు గమనించాల న్నారు. ఈకార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ పావని, సిహెచ్ఓ ఎస్ వి రమణ, సూపర్ వైజర్ భవాని, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంకిత భావంతో పని చెయ్యాలి..



**పాలకొండ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** వైద్య సేవలు అందజేయడంలో అంకితభావం కనబర్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది. జగన్నాథరావు సిబ్బందికి సూచించారు. మండలంలో అన్నవరం పిహెచ్సి,పట్టణ ఆరోగ్య కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు, గర్భిణీలతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన తగు సూచనలు చేశారు. ఎంసీపి కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. హైరిస్క్ గర్భిణిల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు.పిహెచ్సిలో సాధారణ కాన్పులు జరగాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కాలపరిమితి దగ్గరగా ఉన్న మందులను ముందుగా వినియోగించాలన్నారు. వేసవి జాగ్రత్తల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఓఆర్ఎస్ లభ్యతను అడిగి తెలుసుకున్నారు.వెల్నెస్ కేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. దీర్ఘ కాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగుపడుతుందో పర్యవేక్షించాలన్నారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అంకిత భావంతో వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.అప్పారావు, వైద్యాధికారులు డాక్టర్ కమల్ నాథ్, డాక్టర్ వెన్నెల,డాక్టర్ తేజ రతన్ రాజ్,డెమో వై.యోగీశ్వర రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం..



**కురుపాం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పాముల పుష్పశ్రీవాని జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఈరోజు కురుపాం మండలంలో గుజ్జువాయి పంచాయతీ, జిసేవడ పంచాయతీ, పెద్ద గొత్తిలి పంచాయతీ లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో ఎండనక వననక లోవ ముతాలో పర్యటిస్తూ వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశించి మేనిఫెస్టో ను చూపించి వివరించి మళ్ళీ వైసిపి ని గెలిపిస్తే మాట ప్రకారం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు అవతాయిని మళ్ళీ మన వైస్సార్ ప్రభుత్వం వచ్చేలా ఓటు వేసి ఆశీర్వదించాలని అని అన్నారు ఈ ప్రచారంలో ఎంపీపీ శెట్టి పద్మావతి ఇందిరా కుమారి జడ్పీటీసీ సుజాత వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పింఛన్లు నేరుగా మే 1న వారి వారి బ్యాంకు అకౌంట్లోకి, యంపిడివో



**మక్కువ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల వివిధ రకాలుగా అందజేస్తున్న పింఛన్లును లబ్ధిదారుల వారి వారి బ్యాంకు అకౌంట్కు జమ చేయబ డతాయని యంపిడివో పి దేవ్ కుమార్ ఓ ప్రకటనలో సోమవారం తెలిపేరు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 8,549 మంది వివిధ పింఛన్లు లబ్ధిదారులు వున్నారని, అందులో 6,460 మందికి నేరుగా మే 1 న వారి వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడతాయని, మిగిలిన 2,089 మంది అనగా వికలాం గులు, నడవలేనివాళ్లు తదితరులుకు అదే రోజు 7 గంటల నుండీ 9 గంటలలోపు పింఛన్లు పంపిణీ సిబ్బంది వారి వారి ఇళ్లకు వచ్చి నేరుగా ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఆ సమయంలో లబ్ధిదారులు ఎక్కడకు వెళ్ళకుండా, ఈ అవకాశన్ని విని యోగించుకోవాలని ఆయన కోరేరు. అలాగే మండలంలోని 17 సచివాలయంలో 348 వాలంటీర్లు ఉన్నారని, అందులో 278 మంది వారి రాజీనామా పత్రాలను సోమవారం సమర్పించడం జరిగిందని ఈ సందర్బంగా తెలియజేసారు.

## భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పార్వతీశం



**భీమునిపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం న్యాయవాదులు సంఘం ఎన్నికలు 2024-25 సంవత్సరమునకు గాను ఎస్.వాయునందన ఎన్నికల అధికారిగా సోమవారం నాడు భీమిలి లో నిర్వహించడమైనది. అధ్యక్షునిగా ఎమ్. వి. పార్వతీశం అత్యధిక మెజారిటీతో ఎన్.జనార్ధన్ రావు పై, కార్యదర్శిగా కె. ఎస్. ఎమ్.సుధాకర్, అత్యధిక మెజారిటీతో ఎన్.సూరిబాబు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. కోశాధికారిగా ముమ్మిడి శెట్టి సునీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బమ్మిడి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా బోర సూర్య ప్రకాష్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా బి అప్పలరాజు, వి అరుణ కుమారి, వై నర్సింగరావు ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. నూతనముగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు సీనియర్ అభినందించి సత్కరించారు.

## మే 7న అనకాపల్లి నూకాంబిక నెల పండుగ



**అనకాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలివేల్పు శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో వచ్చే నెల 7 నెల జరగబోవు నెల పండుగా సందర్భంగా సోమవారం ఘటాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘటాలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో అమ్మవారి ఘటాలను ఊరేగింపు నిర్వహిస్తామని ఆలయ సహాయ కమిషనర్ బండార్ ప్రసాద్ తెలియజేశారు.

## ఒకటిన విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం లోని కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలోని 33/11 కేవీ కసింకోట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి పీడర్స్ పీఎంఐ వర్క్స్, సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కారణంగా ఒకటవ తేది బుధవారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు. కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలోని కొత్తూరు, పిసినికాడ, సత్యనారాయణపురం, మూలపేట, వేట జంగాల పాలెం, సంపతి పురం, వెంకుపాలెం, రొంగలివాని పాలెం, కుంచంగి, కూండ్రం , విసన్నపేట, రామన్నపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. కావున ఆయా గ్రామాల ఏపి ఈపిడిసీఎల్ విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## వేసవిలో ప్రజా సమస్యలపై చర్చ



**పరవాడ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** వ్యాసవులో ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించారని ఎంపీపీ పైర వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ కోరారు .సోమవారం స్థానికమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా ఎటువంటి తీర్మానాలు చెయ్యలేదు. ఈ సమావేశం లో వ్యవసాయం, విద్య, ఆరోగ్య, నీటిపారుదల, గృహ నిర్మాణ, తదితర శాఖల పై పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మీ మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించారు .ప్రతి గ్రామ పంచాయతీ లో వేసవి కాలం సమయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ణి కీర్తి స్పందన, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ, వాసుపల్లి కి మద్దతుగా వాసుపల్లి తనయుడు సూర్య ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** వైసీపీ మండల(36, 38, 39 వార్డ్స్) అధ్యక్షురాలు, 39వ వార్డు ఇంచార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరుతూ వాసుపల్లి గణేష్ కుమార్ తనయుడు సూర్య సోమవారం సాయంత్రం 39వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రుద్రవారి వీధి, నల్లవారి వీధి, కుర్పమార్కెట్,వాడ వీధి,చిలకపేట,లక్ష్మి టాకిష్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వాసుపల్లి, ఝాన్సీలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వాసుపల్లి సూర్య, కొల్లి సింహాచలంలు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముత్తు సోములు, మైనార్టీ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, స్టేట్ మైనార్టీ డైరెక్టర్ సబిర బేగం, కుల పెద్దలు కదిరి ప్రభాకర్, కదిరి సాయి, సిమెన్ శ్రీను, టీ కొట్టు సోములు, మాధురి, రమణమ్మ, ఎల్లాజీ, పెంటయ్య, నూకలు, సీమెన్ బాషా, లాయర్ రసూల్, తిక్కడ అప్పన్న,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## 37వ వార్డులో సినీ నటుడు పృథ్వీ సందడి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి వంశీని, సైకిల్ గుర్తుపై ఓటేసి శ్రీభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండుటెండలోనూ వంశీతో కలిపి పృథ్వీ నిర్వహించిన ప్రచారానికి భారీ స్పందన కనిపించింది. రెల్లి వీధి, అంబేద్కర్ జంక్షన్, గొల్ల వీధి, భజన కోవెల, యాత వీధి, బ్రహ్మంగారి వీధి, స్కీం ఇళ్ల ప్రాంతాల్లో ఈ ప్రచారం సాగింది. యువతీ యువకులతో పృథ్వీ ఉల్లాసంగా ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి పాలనలో దాచుకోవడం దోచుకోవడమే మిగిలిందని, వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కిందని ఆరోపించారు. పాటలు, మాటలతో ప్రచారంలో జోష్ నింపారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పాలన మారాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేన నుంచి వైసీపీలోకి భారీ చేరికలు



**భీమునిపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్ష చూపని పాలన కు భీమిలి లో నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం చేసే అవినీతి లేని అవంతి శ్రీనివాసరావు పాలన నచ్చి 4,5 వార్డు లు నుంచి టిడిపి నుంచి 100 కుటుంబాలు, జనసేన పార్టీ నుంచి 50 కుటుంబాలు అధిక సంఖ్యలో లో అవంతి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. చేరికను అవంతి శ్రీనివాసరావు స్వాగతించగా 4,5 వార్డు వైసిపి శ్రేణులు బలపరచడం జరిగింది. చేరికపై టిడిపి, జనసేన వారు మాట్లాడుతూ మొదటినుంచి మావి టిడిపి మరియు జనసేన పార్టీ నేపద్యం.టిడిపి అభ్యర్థులు కోసం మేమంతా చాకి రేవు లా కష్టపడి పని చేస్తే ఫలితాలు భూకబ్జా కోరులు అనుభవించేవారని,కనీసం గౌరవం కూడా ఉండేది కాదని, ఇప్పుడైతే ఏకంగా భూ బకాసురుడే భీమిలి టిడిపి అభ్యర్థి గా రావడం తో ఆయన భూకబ్జా వారసులు ఆపడం కష్టం వీరితో ప్రజలకు ఒరిగేది ఏది లేదని,జనసేన వారు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించడం తో మేమంతా వైసిపి పార్టీ లో చేరి పార్టీ కోసం పనిచేసాం జరగబోయే ఎన్నికల్లో భీమిలి లో గంటా శ్రీనివాసరావు టిడిపి తరుపున పోటీ చేస్తుండంతో ఆయన నియోజకవర్గం లో ప్రజలు కు గాని సమస్యలు పరిష్కారం కు గాని ఏనాడు మొఖం చూపే దాఖలాలు లేని పరిస్థితి అంతేకాక ఆయన పాలన అంతా కబ్జాలు మయం ఆయన పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు మాత్రమే బాగుపడతారు ప్రజలు బ్రతుకులు చితికిపోయే పరిస్థితి నెలకొంటుంది అటు వంటి నాయకుడు తో నడవడం ఇష్టం లేక ఏ నియోజకవర్గం లో నిలబడినా నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారి బాగోగులు చూసి సమస్యలు పరిష్కారం చేయడమే కాక అందరిని ఆప్యాయంగా పలకరించి,మచ్చుకైనా అవినీతి అనేది లేని అవంతి శ్రీనివాసరావు గారి వెంట నడవాలని మేమంతా ఆయన సమక్షంలో ఈరోజు వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. మే 13న జరగబోయే శాశనసభ ఎన్నికల్లో పంచాయతీ నాయకులు మేమంతా కలిసికట్టుగా పని చేసి అవంతి ని గెలిపించి జగన్ మోహన్ రెడ్డి కి బహుమతిగా అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో 4,5వ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గంటా గెలుపుతో భీమిలికి మహర్దశ

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** భీమిలి అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం గంటా శ్రీనివాసరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిన అవశ్యకం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న అప్పికొండవీధి, కొంకివీధి, కొండపేట, రాజారావు పేట తదితర ఏరియాలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు స్థానికుల సహకారంతో సూపర్ సిక్స్, మేనిపెస్టో లో ఉన్న పదకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ గంటా గెలుపు తథ్యమైందని అత్యధిక మెజారిటీ కోసం మన ప్రయత్నం సాగాలని అన్నారు. భీమిలి అభివృద్ధి గంటాతోనే సాధ్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు భృతి, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది అమ్మాయిలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలు ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక భరోసా వంటి ఎన్నో పథకాలు ప్రజలకు వందకువంద శాతం లబ్ది చేకూరుస్తాయని అన్నారు. అంతే కాకుండా గతంలో తెలుగుదేశం అధికారంలో ఉండగా ప్రవేశపెట్టిన పథకాలను కూడా పునః ప్రారంభిస్తారని చెప్పారు. మన పిల్లల భవిష్యత్తు కోసం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు బలపర్చిన భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకి, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్ లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, 3,2 వ వార్డు కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మీ, బిజెపి నాయకులు కంటుబుక్త రామానాయుడు, కంటుబుక్త సునీత, విజయ, జనసేన నాయకులు అక్కరమాని దివాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొలగాని నరేంద్రకుమార్, గాడు సన్యాసినాయుడు, చురకల రమణ, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, సంకురుబుక్త జోగారావు, జరజాపు పాపారావు, అప్పికొండ సురేందర్, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, రాజగిరి రమణ, నెక్కెళ్ళ వెంకటరావు, పిళ్ళా తాతారావు, వాసుపల్లి వంశీ, అల్లిపిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే పథకాలు, అభివృద్ధి సాధ్యం

### - నీలిమాంబ అమ్మవారి ఆశీస్సులతో జగనన్న మళ్ళీ సీఎం కావాలి - వాసుపల్లికి అల్లారక్ష కట్టిన ముస్లింలు - 36వ వార్డులో పూజలు చేసి ప్రచారం ప్రారంభించిన బొత్సా ఝాన్సీ, వాసుపల్లి



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** నీలిమాంబ అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తారని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్సా ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 36వ వార్డులో కార్పొరేటర్ మేరీ జోన్స్, మాసిపోగురాజు ఆధ్వర్యంలో వాసుపల్లి ఎన్నికల ప్రచారం పూర్ణ మార్కెట్ నుండి ప్రారంభమైంది. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు తో పాటు తదితర ముఖ్య నాయకులు వారితో పాటు కదిలారు. పూర్ణ మార్కెట్ జంక్షన్ నుండి నుండి ఏవీఎన్ కాలేజీ వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. వయా ఏవీఎన్ కాలేజీ రోడ్డు చిన్నరెల్లి వీధి, రెల్లి వీధి వరకు భారీగా కదలి వచ్చిన జనసంద్రంతో ప్రచార ర్యాలీ సాగింది. ఉత్సాహంగా ఉరికెలు వేస్తూ సాగిన యువత, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అంబేద్కర్ వేషధారణలో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ జగనన్న రావాలి మా కుటుంబాలు మళ్లీ సంతోషంగా సాగాలి అంటూ ప్రజల నీరాజనాలు పలుకుతున్నారన్నారు. జగనన్న వస్తే ఐటీ పూర్తిగా అభివృద్ధి, పోర్టు సిటీ నీ స్మార్ట్ సిటీ గా చేసి విశాఖ ను పరిపాలన రాజధానిగా మారుస్తారన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పవిత్ర గ్రంథంలో భావించే ప్రజలు కష్టాలు తీర్చే సంక్షేమ పథకాల మేనిఫెస్టో తో వైసీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహన్ని నింపింది అన్నారు. దక్షిణంలోనే కాకుండా ఏడు నియోజకవర్గాల్లో బొత్స ఝాన్సీ గెలుపుతో పాటు విశాఖ వైసిపి కైవసం కాబోతుందని జోష్యం చెప్పారు. అంజుమాన్ మసీదులో వాసుపల్లి నమాజ్ అనంతరం ముస్లిం పెద్దలు ఆయనకి అల్లా రక్ష కట్టి ఆశీర్వచనాలు అందించారు. .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంపల గిరిధర్, రామానంద, డాక్టర్ జహీర్ అహ్మద్, రెల్లి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజావల్లి, వార్డు నాయకులు కంటిముచ్చు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర

**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పారదర్శకంగా ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా కోరారు. ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పట్ల ఓటర్లలో, ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల విధులు, నిబంధనలను వివరించారు. జిల్లాలోని సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నిక ప్రక్రియ జరిగిందా లేదా అన్న విషయాన్నివీరు పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ అదనంగా వెబ్ కాస్టింగ్‌తోపాటు, వీడియో రికార్డింగ కూడా జరుగుతుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల రోజు తాము పరిశీలించిన విషయాన్ని రిపోర్టు రూపంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. వీరిచ్చే రిపోర్టు ఎంతో కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక్కోసారి వీరిచ్చే రిపోర్టు ఆధారంగా అబ్జర్వర్లు రీపోలింగ్‌కు కూడా ఆదేశాలను జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నిక మరునాడు జిల్లా పరిశీలకులు నిర్వహించే స్క్రూటినీలో, సూక్ష్మ పరిశీలకుల రిపోర్టుల ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. వీరుకూడా పోలింగ్ సిబ్బందితో పాటు ముందురోజు రాత్రే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. ఉదయం 5.30కు జరిగే మాక్ పోల్ నుంచి, ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకూ వీరు అక్కడే తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. అనంతరం సిబ్బందితోపాటు రిసెప్షన్ సెంటర్‌కు చేరుకొని అనెగ్జర్ 28 ద్వారా తమ నివేదికను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ, పిఓలు, సెక్టార్ అధికారుల విధులపట్ల కూడా మైక్రో అబ్జర్వర్లకు పవర్‌పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల పరిశీలకులు చాబ్రా, తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకుల విధులు, ప్రాధాన్యతను వివరించారు. ఏదైనా సందేహం తలెత్తితే తమను సంప్రదించవచ్చునని సూచించారు. పోలింగ్ సిబ్బందితోపాటే వీరు కూడా ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలు వరకు ఓటింగ్ జరుగుతుందని, 6 గంటల తరువాత సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి చివరినుంచి సీరియల్ నెంబర్లు కేటాయించి, అందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని సూచించారు. పోలింగ్ ముగిసాక తమ రిపోర్టును సీల్డు కవరులో సమర్పించాలని చెప్పారు. మాక్ పోల్ తప్పనిసరి అని, దీనివల్ల ఓటర్లలో, ఏజెంట్లలో ఓటింగ్ ప్రక్రియ పట్ల నమ్మకం, విశ్వాసం ఏర్పడతాయని అన్నారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటు వేసే దృశ్యాన్ని వీడియో రికార్డింగ్, వెబ్ కాస్టింగ్ చేయకూడదని, ఓటర్లు తాము ఎవరికి ఓటు వేశారో, ఆ రహస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందని అన్నారు. పోలింగ్ స్టేషన్లో కనీస సౌకర్యాలు లేకపోతే, సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పోలింగ్ స్టేషన్లో ఏమైనా సమస్యలు తలెత్తినా, పోలింగ్ ఆలస్యం అయినా, ఓటర్లు ఓటు వేయడానికి రాకపోయినా వెంటనే ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, పార్లమెంటు ఏఆర్ఓ సుమబాల, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోలమాంబ మారు వారం పండుగ

**ఆరిలోవ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి మారువారం పండుగ మహోత్సవములు ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కుసుమ హరినాథ్ డాన్స్ అకాడమీ మాస్టర్ దొండపాటి హరినాథ్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు రాత్రికి 7 గంటలకు బుర్రకథ జరుగుతున్నట్లు కంచు మూర్తి నాగరాజు తెలిపారు. అమ్మవారి మారువారం పండగ పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు చీపురుపల్లి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెర్రు తాతారావు, తేలు అప్పారావు, ఎం సీతారాం, బమ్మిడి మహేష్, శంకర్ ఉదయ్ తదితరులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన పిల్లలను కూచిపూడి నృత్య మాస్టర్ సునీతను మెమెంటల్ తో



సత్కరించారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## 72వ వార్డులో వైసిపి గడపగడపకి పర్యటన



**గాజువాక, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** 72వ వార్డు లో గడప గడపకు వార్డ్ పర్యటన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నాడు 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో స్వర్గీయ గుడివాడ గురునాథరావు కుమార్తె గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ సోదరి సురేఖ ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అమర్ నాధుని గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమం ఉడా కాలనీ జంక్షన్ నుంచి కెకెర్ వాటర్ ప్లాంట్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు అండిబోయున లక్ష్మి, రామారావు మాష్టారు, గోవంద రావు, కుమార్ సాయి, స్వాతి, సుధ, కె.శ్రీనివాస్, నాగమణి, వాసవి నాయుడు, మదుసూధన్ రెడ్డి, అండిబోయున అప్పారావు, భవాని, హంసవేణి, సంతోష్, జానకి, వరలక్ష్మి, విజయ, విజయ లక్ష్మి, ఏసుబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నంలో వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం



**పాయకరావుపేట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపాలపట్నం గ్రామంలో పాయకరావుపేట కూటమి ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నుంచి పలువురు టిడిపి లో చేరారు. వీరికి వంగలపూడి అనిత టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కలిదిండి సతీష్ రాజు,వరహాల బాబు, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు,గూటూరు శ్రీనివాసరావు, గణపర్తి రాజబాబు, గొల్లపల్లి నాగు, దొర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరంలో కేకే రాజుకు మరింత బలం

### ముఖ్యమంత్రి సమక్షంలో వైసీపీలో చేరిన కాంగ్రెస్ నేతలు గొంప గోవిందరాజు, కమలాకర రావు





**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కేకే రాజు గారి గెలుపుకు మరింత సుగమం అయ్యింది. ఈ మేరకు విశాఖ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవిందరాజు మరియు మరో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కమలాకర్ రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం లో కేకే రాజు కు మరింత మద్దతు చేకూరి ఆయన విజయానికి సుగమం అయినది.

## ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో శ్రీహరిపురం గణేష్ పూజ కల్చర్ అసోసియేషన్. కమిటీ సభ్యులు, నార్త్ ఇండియన్స్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నార్త్ ఇండియన్స్ కి సర్టిఫికెట్స్ రావట్లేదని అన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తానని ఆయన నార్త్ ఇండియన్స్ కి హామీ ఇచ్చారు.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే స్థానికులతో పాటు నార్త్ ఇండియన్ కి కూడా సమస్యలు పరిష్కరిస్తారు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించినట్లయితే, ఎమ్మెల్యే అయిన తర్వాత మీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు. విశాఖ పశ్చిమ లో ఆనంద్ కుమార్ గెలిచినట్లయితే తమకు అండగా ఉంటారని ఉత్తర భారతీయులు అనడం, గెలిచినంత సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర భారతీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పార్లమెంట్ నుండి 15 మంది

### 6 అసెంబ్లీ నియోజకవర్గాలు నుండి 69 మంది పోటీ

**అనకాపల్లి, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ఉపసంహరణ ప్రక్రియ కూడా ఈరోజు సాయంత్రం తో పూర్తయింది. ఎన్నికల అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి పార్లమెంటు స్థానానికి సంబంధించి 22 మంది నామినేషన్లు వేయగా 7గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని చివరికి పోటీలో 15 మంది అభ్యర్థులు నిలిచారని తెలిపారు. అలాగే అనకాపల్లి జిల్లాలో గల 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాడుగుల నియోజకవర్గంలో 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 2ద్దరు ఉపసంహరణ చేసుకోగా 9 మంది పోటీలో నిలిచారు .పాయకరావుపేటకు సంబంధించి 10 మంది నామినేషన్లు వేయగా ఒకరు ఉపసంహరణ చేసుకోవడంతో 9 మంది పోటీలో నిలిచారు .ఎలమంచిలి కి సంబంధించి 14 మంది నామినేషన్ వేయగా 4గురు ఉపసంహరించుకోగా 10 మంది పోటీలో ఉన్నారు. చోడవరం సంబంధించి 8 మంది నామినేషన్ వేయగా 2డమ్మీ నామినేషన్లు ఉపసహరించుకోగా 8మంది పోటీలో ఉన్నారు .అనకాపల్లి నియోజకవర్గం నుండి 12 మంది నామినేషన్ వేయగా 12 మంది పోటీలో నిలిచారు. నర్సీపట్నం నియోజకవర్గంలో నుండి 8 మంది నామినేషన్ వేయగా 8 మంది కూడా పోటీలో నిలిచారు .మొత్తం మీద 6 అసెంబ్లీ నియోజకవర్గాలు కు సంబంధించి 85 మంది నామినేషన్ వేయగా16 నామినేషన్ లు ఉపసంహరించుకోగా చివరికి 69 మంది పోటీలో నిలిచారు. వచ్చే నెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ లో వీరి భవితవ్యం తేల నుంది.

## మండలంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో ఎన్నికల ప్రచారం

### బిజెపి జనసేన టిడిపి కూట్టమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి



**పాచిపెంట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో సూపర్ సిక్స్ పథకాలతో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో సోమవారం టిడిపి నాయకులు మరియు బిజెపి జనసేన టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలో పనుకువలస పంచాయతీ పరిధిలోగల కందిరివలస, గుంట మామిడి వలస, కొస్తు వలస, చిన్న చీపురు వలస, పెద్ద చీపురు వలస, గడి వలస, కూనం బంధ వలస, గార్ల వలస, ఇటికి వలస, చాకిరాయివలస పలు గిరిజన గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గూర్చి వివరించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ఇంటింటికి గడపగడపకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. సంధ్యారాణిని గిరిజన మహిళలు ఘనంగా పూల దండలు వేసి వీర తిలకం దిద్ది ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మీ అందరి ఆశీస్సులతో సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి మీ సమస్యలను తీర్చుతానని గిరిజనులకు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పనుకువలస పంచాయతీ కందిరివలస గ్రామంలో మంది గిరిజనులుకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి టిడిపి కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ పి భంజు దేవ్, కేతిరెడ్డి చంద్ర, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మంచాల పారమ్మ, ముఖి సూర్యనారాయణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ ఉపసంహరించుకున్న పైలా ప్రసాదరావు



**మాడుగుల, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మాడుగుల తెలుగుదేశం రెబల్ అభ్యర్థి పైల ప్రసాద్ సోమవారం నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ కు, మాడుగుల అసెంబ్లీ కు గాను నామినేషన్ దాఖాలు చేసిన విధితమే. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా మొత్తం సీఎం రమేష్ వేవ్ ఉందన్నారు. ఎక్కడ చూసిన ఆయన పేరే వినపడుతుందన్నారు. మాడుగులలో బండారు సత్యనారాయణమూర్తి గెలుపుకు కృషి చేస్తానని చెప్పారు. అనకాపల్లి జిల్లా లో కూటమి అభ్యర్థులు గెలుపు ఒక్కటే ఇప్పుడున్న మా అందరి లక్ష్యమని, కూటమి ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే రామానాయుడు నామినేషన్ విత్‌డ్రా



**మాడుగుల, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సోమవారం తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాడుగుల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి గెలిపించాలని ఉద్దేశ్యంతోనే తన నామినేషన్ ఉపసంహరణ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గం శాసనసభ ఎన్నికల బరిలో 10 మంది అభ్యర్థులు

**పాతపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ముగ్గురి నామినేషన్లు వివిద కారణాలతో తిరస్కరణకు గురి కాగా 10 మంది పోటీలో నిలిచారు. కీలకమైన నామినేషన్ల ఉప సంహరణ ఈరోజుతో ముగియడం ఎన్నికలకు 14 రోజులు మాత్రమే మిగిలి ఉండటం దీంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇక ప్రచారంపై దృష్టి పెట్టారు. పోటీలో ఉన్న అభ్యర్థుల వివ రాలను పరిశీలిస్తే..కొప్పరౌతు వెంకటరావు (కాంగ్రెస్) బొడ్డే పల్లి కృష్ణారావు (బిఎస్పీ) మామిడి గోవింద రావు (టిడిపి) రెడ్డి శాంతి (వైకాపా) గోళ్ల తిరుపతిరావు (జై భారత్ నేషనల్ పార్టీ)జన్ని సంజీవ రావు (గొండ్వానదండకారణ్య పార్టీ) అసపన్న శంకరరావు ( ఇండిపెండెంట్) కొయ్యాన గోవింద రావు (ఇండిపెండెంట్) బగ్గు కృష్ణ (ఇండిపెండెంట్) ఆర్ మోహన రావు ( ఇండిపెండెంట్) గా పోటీలో ఉన్నారు.

## ఎన్నికల నిబంధనావళి అమలులో మే, జూన్ నెలలకు పింఛన్దారులకు పెన్షన్లను పంపిణీ



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా మే, జూన్ నెలలకు గాను ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాల ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పింఛన్దారులకు పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ ఎం ఎం నాయుడు వెల్లడించారు. ఈ మేరకు ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు, చక్రాల కుర్చీలకు పరిమితమైన వారు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్లను ఇంటింటికి సచివాలయ సిబ్బంది ఒకటో తేదీన అందజేస్తారని చెప్పారు. ఆయా జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మిగిలినవారికి నేరుగా డిబిటి విధానం ద్వారా వారి అకౌంట్లో మే ఒకటో తేదీన పెన్షన్ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి పెన్షన్ ఇచ్చే వారి వివరాలు డిబిటీ ద్వారా పెన్షన్ జమ చేసే వారి వివరాలు సచివాలయాలలో ఉంచడం జరుగుతుందన్నారు. డిబిటి విధానంలో 17,604 మంది, డిబిటి కానివారు 5,840 మంది ఉన్నారన్నారు. పెన్షన్ తీసుకోవడానికి ఎవరూ సచివాలయాలు లేదా ఇతర కార్యాలయాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ విషయంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు.

## 6వ వార్డులో కొన్ని కుటుంబాలు టిడిపిలో చేరిక

### - ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల సమక్షంలో
### - 14 వార్డులో తెదేపా ప్రచారం



**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో ఇతర పార్టీల నుండి తటస్థ కుటుంబాలు చేరుతున్న పరంపర కొనసాగుతుంది. సోమవారం అందులో భాగంగా పట్టణంలోని ఆరో వార్డు పరిధిలోని కొన్ని కుటుంబాలు మజి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ముదిలి నాగభూషణ్ నాయుడు పరమేశు రాజశేఖర్,లతో పాటు కొన్ని కుటుంబాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ విజయ్ చంద్ర సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ ధన్యవాదాలు తెలిపారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అలాగే బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేరికల కార్యక్రమంలో మజ్జి కృష్ణమోహన్, మజ్జి వెంకటేష్ అవార్డు సభ్యులు సుశీల కీలక పాత్ర పోషించారు. చంద్రబాబును మద్దతు పలికి తెదేపాను గెలిపించండి. బోనెల.. సోమవారం ఉదయం పట్టణంలోని 14 వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభ్యర్థి బోనాల విజయచంద్ర గెలుపు కోసం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని సైకిల్ గుర్తుపై ఓటేయాలని అధికారంలోకి వస్తే తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా పార్వతిపురం పట్టణంలో ఉన్న తాగునీరు డంపింగ్ యార్డ్ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతిస్తూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని విజయచంద్ర హామీ ఇస్తూ మద్దతు కోరారు. సూపర్ సిక్స్ కార్యక్రమాల ద్వారా ఇంటింటికీ వన గూరే ప్రయోజనాలను వివరించడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రగతికి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అంధకారం నుండి రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకురావాలంటే చంద్రబాబు నాయకత్వానికి ఓటు వేయాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఇతర నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

### పార్లమెంట్ సాధారణ పరిశీలకులు.. ప్రమోద్ కుమార్ మెహర్దా




**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ పరిధిలోని అరకు ఎంపీ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలలో ప్రశాంత ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థులు ప్రజలు సహకరించాలని పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ధా పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ నిశాంత్ కుమార్ సమక్షంలో వివిధ పార్టీల నేతలు అభ్యర్థులతో కలిసి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమవళి నిబంధనలు తూచా తప్పకుండా అన్ని పార్టీలు అభ్యర్థులు పాటించాలని సూచించారు. ప్రభుత్వ ప్రైవేటు స్థలాలలో ఎన్నికల సంబంధిత రాతలు ఉండకూడదని అన్నారు. జిల్లా కలెక్టర్, అరకు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచారాల నిమిత్తం ముందస్తు అనుమతులు తీసుకోవాలని అలాగే వారి ప్రచారానికి మాత్రమే కట్టుబడి ముందుకు పోవాలని ఎక్కడ కుల దూషణలు ప్రేరేపిత ప్రచారాలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు ఉండకూడదని తెలిపారు. అల్లూరు జిల్లా పరిధిలోని నియోజక వర్గాలలో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని అలాగే ఆయా నియోజకవర్గాల్లో కార్యక్రమం మే 11 తో ముగుస్తుందని తెలిపారు. మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ సాలూరు కురుపాం నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పార్వతిపురం నియోజకవర్గంలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నాయకులు తో పాటు ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ మాడుగులను మోడ్రన్ మాడుగులగా తీర్చిదిద్దుతా

### మాడుగుల వైసీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ



**మాడుగుల, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మాడుగుల ప్రాంతాన్ని మోడల్ గా అభివృద్ధి చేసిన ఘనత డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దక్కుతుందని, అతి తక్కువ కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించి అనూహ్య రీతిలో అభివృద్ధిని చేసి చూపించిన నాయకుడు ముత్యాలనాయుడు అని, ఆయన ఆదర్శంగా మోడల్ మాడుగులను మోడ్రన్ మాడుగులుగా తీర్చిదిద్దే దిశగా సేవ చేస్తానని మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అనంతరం గ్రామ గ్రామానికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టో సువివరంగా వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలేవి నెరవేర్చకుండా నూతనంగా కల్లబొల్లి హామీలతో ప్రజలను మాయ మాటలు చెప్పి మభ్యపెట్టే దిశగా టీడీపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ఎన్నడూ లేనివిధంగా నవరత్నాలు తో సహా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ, వాటిని 99 శాతం అమలు చేస్తూ మరింత మంచి పనులకు శ్రీకారం చుట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించి, తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఆమె వెంట ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం, మాజీ ఎంపీపీ పెదబాబు, మండల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీను, గ్రామల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నియోజకవర్గం ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు

**పూసపాటిరేగ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** నిర్మల నియోజకవర్గం లో జరగబోయే శాసనసభ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు నామ పత్రాల పరిశీలనలో అధికారులు అధికారికంగా ప్రకటించారు.. నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వారిలో అక్షర క్రమంలో 1వ అభ్యర్థిగా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (( వైయస్సార్ ) పార్టీ అభ్యర్థిగా, ప్రస్తుత ఎమ్మెల్యే బొడ్డు కొండ అప్పలనాయుడు నిలవగా,2 వ అభ్యర్థిగా బహుజన సమాజ్వాది పార్టీకి చెందిన ఎరుకొండ తేజ రాణి, 3వ అభ్యర్థిగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సరగడ రమేష్ కుమార్, 4 వ అభ్యర్థిగా రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుంచి అదపాక సూరిబాబు.,5వ అభ్యర్థిగా సమాజ్వాది పార్టీ చెందిన కర్రి కృష్ణ, 6వ అభ్యర్థిగా జై భీమ్ రావ్ భరత్ పార్టీ తరఫున టీ. నరసయ్య,7వ అభ్యర్థిగా . అఖిల్ భారతీయ జన సంఘ పార్టీ తరఫున నడిపేన శ్రీను, 8వ అభ్యర్థిగా జాతీయ జనసేన పార్టీ తరఫున మజ్జి నాగమణి, 9వ అభ్యర్థిగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరఫున లెంక మాధవి, 10వ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున లోకం మాధవి, 11వ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా కందమటిల్ జయేష్,

12వ అభ్యర్థిగా పసుపులేటి సత్య ప్రసాద్ బాబు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అభ్యర్థులుగా పోటీలో తలపడనున్నారు. నియోజకవర్గంలో మొత్తం21,3'551 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు105613 కాగా, మహిళా ఓటర్లు 107935 మంది ఉన్నారు. ఎన్నికలు మే 13న జరగనుండగా ఆ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కు ద్వారా అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఎన్నికల ఫలితాలు జూన్ 4న లెండి కళాశాలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ద్వారా అభ్యర్థుల ఫలితాలు తేలనున్నాయి.

## అవినీతి మచ్చలేని నాయకురాలు రెడ్డి శాంతిని గెలిపించండి



**పాతపట్నం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** పేదల జీవితాలలో వెలుగులు నింపిన ప్రభుత్వానికి అండగా మరో అవకాశం ఇవ్వండి.. ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజల కు అందాలంటే మళ్ళీ సీఎం గా జగన్ గెలవాలని పాతపట్నం నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన యుడు, వైసీపీ యువ నేత రెడ్డి ఓం శ్రీకృష్ణ ప్రజలకు వివరించారు. పాతపట్నం మేజర్ పంచాయితీ నేతాజీ నగర్, రాజీవ్ నగర్, శివశంకర్ 6 వ కొలనీ లో రెడ్డి ఓం శ్రీకృష్ణ పాతపట్నం మండల వైసీపీ నేతలతో కలిసి పాతపట్నం నియోజకవర్గంలో రానున్న మే 13 వ తేదిన జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే గా మళ్ళీ రెడ్డిశాంతి ని గెలిపించాలని, ఆలాగే శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు సభ్యుడు పేరాడ తిలక్ ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, సవిరిగాన ప్రదీప్,పాతపట్నం మండల వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ తోపాటు జడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గురాడి అప్పన్న వైసిపి మండల కార్యదర్శి గోకవలస రాము, సి ఎచ్ సి డైరక్టర్ మజ్జి.వరదరాజు, శ్రీ నీలమణిదుర్గా అమ్మవారి ఆలయం పాలకమండలి చైర్మన్ నూలు ఈశ్వరరావు, పోలాకి నరేష్, పోలాకి రేణుక ఎంపీటీసీ సభ్యురాలు కనకాల కర్రన్న వార్డ్ మెంబర్ టంకాల సుధాకర్, ఎన్ని.తిరుపతిరావు,, సవిరిగాన. కృష్ణారావు, శిస్టు.సూర్యనారాయణ మాష్టారు,,వైశ్యారాజు రాజు అన్నపూర్ణమ్మ సిర్ల ప్రభాకరరావు, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### లక్షింపేట ఓటర్లుకు ఐపీఎస్ అధికారి స్వచ్ఛంద పటేల్ సూచన



**వంగర, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** ప్రతీ ఒక్క ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల నీ ఎన్నికల అధికారి (ఐ పీ ఏస్ ) స్వచ్ఛంద పటేల్ మండలంలో లక్ష్మీంపేట గ్రామ ఓటర్ల ను కోరారు.అతి సమస్యాత్మక గ్రామామైన లక్ష్మీంపేట గ్రామంలో సోమవారం నాడు సాయంకాలం గ్రామ ఓటర్ల(ప్రజల)తో గ్రామమంతా పర్యటించి ఓటర్లకు సూచించారు.ఎవరికీ, ఏ క్కరికీ భయపడ వలసిన పని, అవసరంలేదని భరోసా నిచ్చారు. ఓటర్లు నిర్భయంగా బయటపడాలని,మీకు మీకున్న హక్కును మీరు వినియోగించుకోవాలని,ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేయవచ్చని గ్రామంలో ఓటర్లు గాని ఇతర వ్యక్తులు గాని ఏదైనా సమస్యలు ఉంటే ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఉన్న అబ్జర్వర్ నేరుగా ఫోన్ చేయొచ్చునని ఓటర్ల కు తెలియ పరిచారు.ఈ మేరకు సచ్చింద్ర పటేల్, ఫోను నంబరు 7075196069 కు ఫోను చేయాలని కోరారు. ఫోను చేస్తే మీకు ఇబ్బంది కలిగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగు తుందని వా రికి వివరించారు.మే 13 న జరగ నున్న "సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటర్ నేరుగా బూతు వద్ద కు వెళ్లి ప్రజాస్వామ్యంలో మీకున్నటు వంటి ఓటు హక్కును మీరు నచ్చేవిధంగావేసుకోవ చ్చునన్నారు. ఎవరి వద్ద ఎవరూభయపడ వలసిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాం రూరల్ సీఐ శ్రీనివాస రావు,ఎస్ ఐ జనార్ధన రావు తదితర పోలీసులు ఓటర్లు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధిలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ అమ్మవారి 3 వ ఆలయ వార్షికోత్సవము మే 1 బుధవారం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి వేద పండితులు అక్కా జోశ్యుల శ్రీహరి శర్మ అద్వర్యం లో మంగళ వారము నుంచి అమ్మవారి ఆలయం లో విగ్నేశ్వర పూజ పుణ్య హావచనం సర్వ దేవతా ఆహ్వాన అర్చన మంగళ వారం ఉదయం 9 గంటల నుంచి గ్రామం లోని మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే అదేరరోజు సాయంత్రం పట్టాలమ్మ పట్టాలమ్మా గుడి నుంచి హారేరామ సంకీర్తన లతో 54 ఘటాల ఊరేగింపు సాయిబాబా మందిరం వరకు ఉంటుంది కోలాట బృందాలతో కోలాట ప్రదర్శన ఆలయ ప్రాంగణం లో ఉంటుంది అని శ్రీహరి శర్మ తెలిపారు బుధవారం సామూహిక లలితా హెూమం శ్రీ రుద్ర హెూమము నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో గ్రామస్థులు అందరు పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

## మే నెల పెన్షన్స్ బ్యాంకు అకౌంట్ కె వికలాంగులు పెన్షన్స్ ఇంటికే తెచ్చి ఇస్తారు ఎంపిడివో



**లక్కవరపుకోట, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో మే నెల పెన్షన్స్ పంపినీ లో ప్రభుత్వము మార్పు చేసింది అని 75% పెన్షన్స్ లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్ లో వేస్తారు అని వికలాంగుల పెన్షన్స్ మాత్రమే నేరుగా ఇంటికి వెళ్లి ఇస్తారని అలాగే బ్యాంకు అకౌంట్ లో రిజెక్ట్ అయిన వారి పెన్షన్స్ కూడా డోర్ టు డోర్ వెళ్లి ఇస్తారని ఎంపీడీఓ రూపేష్ తెలిపారు పెన్షన్స్ పంపినీ పై ఆందోళన వద్దని ఈ నెల కు మాత్రమే ఇలా ఉండవచ్చని ఎన్నికల అనంతరం అంతా సర్దుకోవచ్చన్నారు మండలం లో మొత్తం 6700 డి బి టి ద్వారా 2150 పెన్సన్స్ నేరుగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

## ముమ్మరంగా బిఎస్పీ అభ్యర్థి నాగరాజు ప్రచారం



**మాకవరపాలెం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** బిఎస్పీ పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థి బొట్టా నాగరాజు మాకవరపాలెం మండలం మామిడిపాలెం, అడిగర్లపాలెం, అప్పన్నపాలెం, తూటిపాల గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన, ప్రస్తుతం పాలిస్తున్న పార్టీల వల్ల పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చిటికెల అప్పలనాయుడు, యువజన నాయకులు సూరిబాబు, అచ్చిబాబు, ప్రసాద్, రవి, గంగరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగు కోసం కూటమి అధికారంలోకి రావాలి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



**గొలుగొండ, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రం బాగు కోసం కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. సోమవారం మండలంలోని కొత్తఎల్లవరం గ్రామంలో ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగాయి తప్పా అభివృద్ధి జాడ కానరాలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమికి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి శంబంగి ముమ్మర ప్రచారం

### అభివృద్ధి చూసి ఓటు వేయండి



**తెర్లాం, ఏప్రిల్ 29, మేజర్‌న్యూస్:** మే నెల 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బొబ్బిలి నియోజక వర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న వై సీ పీ అభ్యర్థి శంబంగీ వెంకట చిన అప్పల నాయుడు సోమవారం కూనా యవలస ఎం. ఆర్. అగ్రహారం కుమ్మరి పేట రంగప్ప వలస వెలగ వలస సోమిద వలస గ్రామాల్లో ముమ్మ రంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథం పైన నిలబడి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం పేరిట అమలు జరిపి న విషయం ప్రజలకు తెలియంది కాదని అన్నారు.ఆ అభివృద్ధి చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. వైనాట్ 175 అన్న నినాదాన్ని మీరు నెరవేర్చాలని మరల ముఖ్య మంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో గెలిపించి అఖండ విజయం సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని ప్రజలను కోరారు. అందుకు మీరు చేయాల్సిందల్లా బొబ్బిలి నియోజక వర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న నాకు ఒక ఓటు విజయనగరం పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్ర శేఖర్ రావు కు ఓ క ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎం.పి.పి. ప్రతి నిధి నర్సుపల్లి బాబ్జీ రావు బొబ్బిలి ఎ.ఎం.సి. చైర్మన్ బో మ్మి శ్రీనివాస రావు వైస్ ఎం.పి.పి చేపెన సత్య నారాయణ జెడ్ పి టి సి ప్రతినిధి జి రామారావు వైసిపి మండల అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు మాజీ జెడ్ పి టి సి ప్రతినిధి బోను అప్పలనాయుడు మండల వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.

